ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
గురువారం, మే 21, 2026 | సంపుటి - 20 | సంచిక 242 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు

### ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి సురేఖ

వరంగల్ : సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.



2లో



## నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

### అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన

### పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులుకు సంబందించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్ఆర్‌డీలో సమీక్ష నిర్వ హించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జా తీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్ట్‌లకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవస రమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దా మని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. 2లో



## జిల్లాలకు కూడా ఐటి విస్తరణ

### 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి
### హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
### డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ
### ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు
### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన



హైదరాబాద్ : ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్,కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. 2లో



## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

### సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం

### నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

న్యూఢిల్లీ : విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ. 5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ. 4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

తరువాయి 2లో

## సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

### పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం

న్యూఢిల్లీ : భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరు కానున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావే శాలకు పుతిన్ 2లో

## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే



### వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ

న్యూఢిల్లీ : కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది.

తరువాయి 2లో

## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'


### జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
### అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కొమరం భీమ్ ఆసిఫాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మధ్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనమండలి సభ్యులు దండే విఠల్ 2లో



## రాయలసీమలో తొలి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్

### 11 నెలల రికార్డు టైమ్‌లో పూర్తి చేసిన ఎస్ఎఇఎల్
### త్వరగా పూర్తి చేయడంపై చంద్రబాబు ఎక్స్ వేదికగా ప్రశంసలు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024' కింద తొలి భారీ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి అయ్యింది. రాయలసీమలో ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభోత్స వానికి సిద్ధమైంది. రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుని.. ఈ నెల 22న ప్రారంభం కానుంది. కాగా, ఈ ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వానికి ప్రతిష్మాత్మక విజయంగా నిలిచింది. ఈ ప్రాజెక్టుపై స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ ప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. రూ. 3 వేల కోట్ల పెట్టుబడితో నిర్మించి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు రాష్ట్రంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, ప్రభుత్వ వేగవంతమైన 2లో

## గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

### బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు
### కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి
### కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ



## ప్రవాసుల సంక్షేమానికి ప్రత్యేక కృషి

### తెలంగాణ ఎన్నారై సలహా కమిటీతో మంత్రి కొండపల్లి

అమరావతి : ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కరానికి ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారంఏపీ ఎన్ఆర్టీ భవన్‌లో మంత్రి కొండపల్లితో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సలహా కమిటీ సమావేశమైంది. ఏపీలో అమలవుతున్న ఉత్తమ ఎన్నారై పద్ధతులు, సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం ఏపీలో తెలంగాణ కమిటీ పర్యటిస్తోంది. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమంపై ఏపీలో అమలవుతున్న పద్ధతులపై తెలంగాణ కమిటీ అధ్యయనం చేస్తోంది. తరువాయి 2లో

# నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు

బుధవారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్య పుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. రోజుకు ఒక స్వామిజీ స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజులు.. 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతి రోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. లాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించారు. ఈ పుష్కరాల సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సేవలందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ అంత్య పుష్కరాలు జరుగనున్నాయి.

# సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

హాజరవుతారని దక్షిణాఫ్రికాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. జిన్‌పింగ్ కూడా ఈ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. 2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ బోర్డర్ వద్ద ఉద్రికత్తల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమావేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.

# విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

# స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

## ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ

హైదరాబాద్,మే20 : రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్లకుడ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎక్సిటింగ్విషర్, ఎమ్జర్గ÷న్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.

# జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం

## కోనేరులో పడి ముగ్గురు బాలల మృతి

జగిత్యాల,మే20 : జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్విత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి-భూషణం దంపతుల పిల్లలు మన్విత్, మనస్వి కాగా.. భార్గవి-శేఖర్ కుమారుడు షార్విండ్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని.. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్లు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు. ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. టీ÷ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జిల్లాలకు కూడా ఐటి విస్తరణ

జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన చేశారు. ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ఎ÷-లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ-ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోడీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

# ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు.ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

న్యూఢిల్లీ : బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు హెచ్చరిక

## పేలకు ఉచిత వైద్యం అందించాల్సిందే అన్న సుప్రీం

న్యూఢిల్లీ,మే20 : సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో (క్షఖఆ) 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ÷ూక్షఖ రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్ చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

# జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చి, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

# రాయలసీమలో తొలి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్

నిర్ణయ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ స్వచ్ఛ ఇంధన రాజధానిగా నిలబెట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు నిర్మాణం పూర్తి కావడంపై మంత్రి లోకేశ్ స్పందించారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడి, 600 మెగావాట్ల సామర్థ్యంతో రికార్డు స్థాయిలో ప్రాజెక్టు నిర్మించినట్లు మంత్రి తెలిపారు. కేవలం 11 నెలల్లో పూర్తి చేసినట్లు చెప్పుకొచ్చారు. ÷ూంఇఒ భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు మే 22న రాయలసీమలో ప్రారంభం కానుందన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మేము కేవలం ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మాత్రమే చేయము, రికార్డులనూ బద్దలు కొడతాం' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కాగా, రాయలసీమలో ఏర్పాటు చేసిన ఈ మెగా సోలార్ ప్రాజెక్టుతో భారీ స్థాయిలో గ్రీన్ పవర్ ఉత్పత్తి జరగనుంది. దీంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు.

# అత్తాపూర్ యువతి కిడ్నాప్ కేసు సుఖాంతం

## ఛేజ్ చేయడంతో పారిపోయిన దుండుగులు

హైదరాబాద్,మే20 : అత్తాపూర్‌లో యువతి కిడ్నాప్ కథ సుఖాంతంగా ముగిసింది. ఎట్టకేలకు యువతిని పోలీసులు ట్రేస్ చేశారు. మలక్‌పేట్‌లోని తన ఇంట్లోనే యువతి సేఫ్‌గా ఉన్నట్లు తెలిపారు. ఫోన్ నంబర్ ఆధారంగా యువతిని పోలీసులు గుర్తించారు. అత్తాపూర్ జోయ్ ఆస్పత్రి వద్ద అర్ధరాత్రి యువతి కిడ్నాప్ అవడం సంచలనం సృష్టించింది. ఓ యువతిని కొందరు వ్యక్తులు థార్ కార్‌లో వచ్చి అందరూ చూస్తుండగానే బలవంతంగా కిడ్నాప్ చేశారు. విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. యువతిని కిడ్నాప్ చేసిన కారును ఛేజ్ చేశారు. అయితే కిడ్నాపర్లు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు. కార్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడంతో వివరాలు సేకరించడం పోలీసులకు కష్టంగా మారింది. జోయ్ హాస్పిటల్ హౌస్ కీపింగ్ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యువతిని కొందరు వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కిడ్నాప్‌కు ముందు యువతి ఆస్పత్రి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ కొన్ని వస్తువులను కొనుగోలు చేసి.. ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఫోన్ నంబర్ ఆధారంగా.. మలక్‌పేటకు చెందిన యువతిగా నిర్ధారించారు. అక్కడకు వెళ్లి చూడగా.. యువతి తన ఇంట్లోనే సేఫ్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,మే20 : శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇటీవల గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, బంగారం వంటి విలువైన వస్తువులు తరలిస్తూ స్మగ్లర్లు భారీగా పట్టుపడుతున్నారు.

# నేటి నుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

### భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్

### తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి

### హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా

### విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం



హైదరాబాద్ : సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం చేస్తారు. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 300 మంది వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు నియమించారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు. ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

**కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడా**

**దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్ : తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగాఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపైప్రత్యేకశ్రద్ధవహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రులవరకువైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయంఅందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

హైదరాబాద్,మే20 : ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది. ఈ మేరకు మెడికల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోక పోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ధాన్యం నిల్వలకు అదనపు స్థలాలు

**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

నిర్మల్,మే20 : నిర్మల్ జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే గోదాములకు తరలించాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అదనంగా ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు సమకూర్చుకోవాలన్నారు. నిరంతరాయంగా తరలింపునకు అనుగుణంగా తగినన్ని లారీలు, హమాలీలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేశ్, డీఆర్డీవో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇకపోతే నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా శ్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు పారదర్శకంగా జరగాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ పక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. . అందుబాటులో లేని రైతుల వివరాలను వివిధ మార్గాల్లో అన్వేషించాలని సూచించారు.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

**సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక**

**ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి**

**ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్**

**పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సిఎం రేవంత్**

హైదరాబాద్,మే20 : డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు,ఐజీ లు. సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ... డిపోర్టమెంట్ లో ఎస్ ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు. ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి

**ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయమే పనులు ప్రారంభించాలి**

**పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్**

హైదరాబాద్,మే20 : ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. ఈ పథకం జూన్ 30 వరకు కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ / గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం రోజుకు 15 లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటుండగా, వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని సూచించారు. ప్రతి రోజు పనుల కోసం ముందురోజే కార్మికుల సమీకరణ చేపట్టాలని, పనులు గ్రామ హాబిటేషన్ పరిధిలోనే ఉండేలా చూడాలని తెలిపారు. ఎండ తీవ్రతల దృష్ట్యా ఉదయం 5.30 గంటలకే పనులు ప్రారంభించి, ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 40 రోజుల పాటు ఎంపీడీవోలు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించి పనులను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల్లో కూడా ఫామ్‌పాండ్‌ల నిర్మాణ పనులను చేపట్టి రైతులకు ఉపయోగకరంగా మలచాలని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం వేళల్లో జిల్లా కలెక్టర్లు స్వయంగా ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి సుమారు 8 వేల మహిళా గ్రామ సంఘ భవనాలకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో రాబోయే 40 రోజుల్లో ఎక్కువ సంఖ్యలో భవన నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరం చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల బ్యాంకు లింకేజి రుణాల రికవరీపై దివ్య మాట్లాడుతూ ఎన్‌పీఏలను జీరోకి తీసుకురావడంలో జిల్లాలు ముందుండాలని తెలిపారు. ముఖ్యంగా స్త్రీనిధి రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బ్యాంకు రుణాల మంజూరు, స్త్రీనిధి రుణాల మంజూరు, చెల్లింపులు, ఎన్‌పీఏల నియంత్రణపై ప్రతి నెల జిల్లా కలెక్టర్లు ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.

## శ్రీశ్రీరవిశంకర్ గొప్ప మానవతావాది

**జాతి నిర్మాణంలో ఆయనది గొప్ప పాత్ర**

**ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవంలో చంద్రబాబు**

బెంగళూరు,మే20 : 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ ఆధ్యాత్మిక నాయకుడే కాదు.. గొప్ప మానవతావాది అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఆ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాతి నిర్మాణానికి తోడ్పడుతున్న శ్రీశ్రీ రవిశంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సామరస్య సందేశం చేరవేతతో పాటు ఆధునిక భారత్‌కు ఆయన వారధి. అనేక ఖండాల్లో గురుదేవ్ దశాబ్దాలుగా సందేశాలు ఇస్తున్నారు. ఒత్తిడి రహిత జీవితం, హింస లేని సమాజం కోసం ఆయన పాటుపడ్డారు. సమాజంలో నెలకొన్న సంఘర్షణలు, అస్థిరతను పారద్రోలేందుకు కృషి చేశారు. ప్రపంచ దేశాల నుంచి మారుమూల గ్రామాల వరకు అహింస స్థాపనకు పాటుపడ్డారు. 45 ఏళ్ల క్రితం సాధారణ విజన్‌తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఏర్పడింది. ఈ సంస్థ వార్షికోత్సవంలో పాల్గొనడం గొప్ప గౌరవం.ఇది వ్యక్తిగత, వ్యవస్థ వేడుక కాదు..మానవత్వ విలువలకు వేడుక అని కొనియాడారు. ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల కారణంగా దేశం ఇబ్బందుల్లో ఉంది. ఎంత కష్టకాలమైనా ఎదుర్కొనే గొప్ప నేత మోదీ ప్రధానిగా ఉన్నారు. ఏపీని టెక్నాలజీ హబ్‌గా రూపొందిస్తున్నాను. ఎన్నో కొత్త టెక్నాలజీలకు రాష్ట్రాన్ని వేదికగా చేస్తున్నాను. టెక్నాలజీలు ఎన్ని వచ్చినా ప్రశాంతత లేకుంటే ఉపయోగం ఉండదు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఏపీకి తన సేవలు అందించాలి. అత్యుత్తమ రాష్ట్రంగా నిలిపేందుకు గురూజీ సహకారం కావాలని చంద్రబాబు అన్నారు. ఐటీ సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ వేదికపై నిలిపారని ఆయన కొనియాడారు. అమెరికా సదస్సులో చంద్రబాబు గొప్ప విషయం చెప్పారు. యువతలో అత్యుత్తమ పరివర్తన సాధించడం తన లక్ష్యమన్నారు. నేడు ఆయన తన లక్ష్యాన్ని సాధించారు. అమెరికాలో ఏపీకి చెందిన 60-70 శాతం మంది ఐటీ ఉద్యోగులు తెలుగు మాట్లాడతారు. మేరీల్యాండ్, వర్జీనియా ప్రాంతాలు మినీ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నాయని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల ఆందోళన

**సకాలంలో కొనుగోళ్ల లేక రోజుకోచోట ధర్నాలు**

ఆదిలాబాద్,మే20 : గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతులను వరుస కష్టాలు వెంటాడుతూనే ఉ న్నాయి. యాసంగిలో పండిన జొన్నల కొ నుగోళ్లను ప్రభుత్వం ఆలస్యంగా చేపట్టింది. దీంతో పక్షం రోజులుగా అమ్మకునేందుకు అవకాశం లేకుండా పోయింది. పొ లాల్లోనే జొన్నలను నిల్వచేసి రాత్రి, పగ లు కాపల ఉంటున్నారు. అదిలాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన ఐదు రోజులవరకు కొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో వర్షానికి పంట తడిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు న మోదవుతుండగా ఎండలు మండిపోతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పంటను సేకరిస్తామని ప్రకటించిన అధికారులు కొనుగోళ్లను తరచూ వాయిదా వేస్తున్నారు. వా యిదా అనంతరం ఈ నెల 14న కొనుగోళ్లను ప్రారంభించిన పీఏసీఎస్ సిబ్బంది ఐదు రోజులపాటు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ యార్డులో పంట నిల్వలు పేరుకపోవడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తామని విషయం చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు. సంచుల్లో నింపిన జొన్నలు లారీల్లో లోడ్ చేసిన తర్వాత వివరాల పత్రాలు ఇస్తామని అప్పటి వరకు ఉండాలని సూచిస్తున్నారు. దీంతో రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డులోని సంచుల వద్ద రాత్రి, పగలు కాపలా ఉంటున్నారు. రోజుకు ఎనిమిది లారీలు వస్తున్నాయని ఐదు వేల సంచులు మాత్రమే రవాణా చేస్తున్నారని రైతులు తెలిపారు. రెండు రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం ఉండడంతో ఎప్పుడు వర్షం పడుతుందో, పంట తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

**విజయ్ మంత్రివర్గంలోకి ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

**59 ఏళ్ల తరవాత తమిళనాట అధికారంలోకి కాంగ్రెస్**

చెన్నై,మే20 : దాదాపు 59 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు మంత్రివర్గంలోకి అడుగుపెడుతోంది. ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం గురువారం నాడు మంత్రివర్గ విస్తరణ సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి.విశ్వనాథన్ లు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలియజేశారు. 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదంతో పార్టీ ఎమ్మెల్యేలు అడ్వకేట్ రాజేష్ కుమార్, పి.విశ్వనాథ్‌లు విజయ్ సారథ్యంలోని తమిళనాడు క్యాబినెట్‌లో మంత్రులుగా గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇది మాకు ఒక చారిత్రక సందర్భం. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు క్యాబినెట్‌లో చేరుతోంది. ప్రభుత్వంలో చేరుతున్న మా ఎమ్మెల్యేలు ఇద్దరికీ అభినందనలు. తమిళనాడు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్దేశిరచిన సంక్షేమ, ప్రజానుకూల ప్రభుత్వ విజన్‌ను సాకారం చేస్తారని ఆశిస్తున్నాం' అని ఆ పోస్టులో కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలకు జూనియర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. సుదీర్ఘ కాలంగా డీఎంకేతో పొత్తు సాగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కాకుండా పరోక్షంగా మద్దతు కొనసాగస్తూ వచ్చింది. ఇటీవల ఎన్నికల అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో డీఎంకే పార్టీతో పొత్తుకు ఉద్వాసన చెప్పి విజయ్ టీవీకే ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆ పార్టీతో జతకట్టింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 118 స్థానాల్లో గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు 10 సీట్లు తగ్గడంతో పొత్తులకు తెరతీసింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయూఎంల్, వీసీకేలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో విజయ్ ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో తొమ్మిది మంది క్యాబినెట్‌లో చేరారు.

## పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి పూర్తి కల్పితం

**8మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడి**

పాడేరు,మే20 : పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి పూర్తి కల్పితమని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు. కల్పిత దాడి ఘటనలో 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఏ1 పాస్టర్ అభినయ్, ఏ2 బిల్లా కిరణ్, ఏ3 కె.బెన్హర్, ఏ4 భానుప్రసాద్, దాడికి సహకరించిన వసంతకుమార్, ప్రేమ్‌కుమార్, సత్యరాజు, ఇంద్రకుమార్‌పై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్న అభియోగంపై కేసులు పెట్టినట్లు చెప్పారు. అభినయ్‌పై గతంలో వరకట్నం, యువతిని వేధించిన కేసులు ఉన్నాయని తెలిపారు.

# సంపాదకీయం

## ట్రంప్ అధికారాలకు కత్తెర

ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితే పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహాఇర శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధ్రానం ఇస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమినియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ ర్గి÷నైరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వణ్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

# నవంబర్ వరకూ చమురు సంక్షోభం!



అమెరికా ఇరాన్ దేశాల మధ్య ఇప్పటివరకు ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఫలితంగా హార్మూజ్ జలసంధి దిగ్బంధం ఇప్పట్లో ముగిసే సూచనలు కనిపించడం లేదు. రానున్న అక్టోబర్ నవంబర్ వరకు ఈ దిగ్బంధం కొనసాగే సంక్షోభం తప్పదని, నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఈ ప్రభావం భారత్ తోపాటు అనేక దేశాల ఆర్థిక పరిస్థితిపై తీవ్రంగా ఉంటుందని అంచనా వేస్తున్నాయి. పశ్చిమాసియాలో శాంతి సాధనకు ఓ వైపు కృషి జరుగుతున్నా మరో వైపు అమెరికా ఇరాన్ మధ్య చర్చల్లో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. అమెరికా కొత్తగా అయిదు షరతులను తెరపైకి తెచ్చి వీటిని ఇరాన్ తప్పనిసరిగా అంగీకరిస్తేనే శాశ్వత కాల్పుల విరమణకు అంగీకరిస్తామని అమెరికా మెలికపెట్టింది. ఇరాన్ తన వద్దనున్న 400 కిలోల శుద్ధి చేసిన యురేనియం తమకు అప్పగించాలని, ఇరాన్ అణు కర్మాగారాల్లో కేవలం ఒక సముదాయం మాత్రమే పనిచేయాలని, మిగిలినవి తక్షణమే మూసివేయాలని, క్షిపణి నిల్వలను పూర్తిగా తగ్గించుకోవాలని అణ్వాయుధాలను ఇరాన్ సొంతం చేసుకోడానికి వీలులేదని అమెరికా షరతులు విధించింది. ఈ షరతులకు ఇరాన్ తలొగ్గడం లేదు. తమ దేశ రక్షణ, భద్రత అవసరాలు దృష్టా అణు కర్మాగారాలను కానీ, అణు నిల్వలను కానీ తగ్గించే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తోంది. ఈ అణ్వాయుధాలు తమ భద్రతకే తప్ప మరే దేశం పైనా దాడి చేయడానికి ఉపయోగించబోమని హామీ ఇస్తోంది. అమెరికా ఆంక్షలు, విధానపరమైన నిర్ణయాల వల్ల తాము అపారంగా నష్టపోయామని, అందుకు తగిన నష్టపరిహారం అమెరికా చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ఒప్పందం కుదిరినా యుద్ధం ముగించే ఆలోచన అమెరికాకు లేదని, ఈ మేరకు కచ్చితమైన హామీని అమెరికా ఇవ్వలేకపోతోందని ఇరాన్ చెబుతోంది. ఏదేమైనా అటుఇటు రాద్ధాంత సిద్ధాంతం కొనసాగుతోందే తప్ప ఒక కొలిక్కి రావడం లేదు. ఈ పరిస్థితుల కారణంగా ఇరాన్‌ను ఎలాగైనా తమ దారిలోకి తీసుకురావాలన్న పట్టుదలతో ట్రంప్ గట్టిగా ఉన్నారు. కొన్ని రోజులపాటు ఇరాన్‌పై సైనిక చర్యలు చేపట్టకపోవడం 'తుపాన్‌కు ముందు ప్రశాంతం'గా ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని సంకేతాలిచ్చారు. సమయం మించిపోతోందని, తమతో త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరించారు. కృత్రిమ మేధ (ఎఐ) సహాయంతో రూపొందించిన ఒక ఫోటోను జత చేస్తూ 'ట్రూత్ సోషల్' లో పోస్టు వైరల్ చేశారు. పొదుపు మంత్రంతో అదుపు తప్పిన ధరలు 'తుపాన్ ముందు వాతావరణం ప్రశాంతంగానే ఉంటుంది' అని అర్థం వచ్చేలా ఆ ఫోటోకు వ్యాఖ్య రాశారు. అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో కొన్ని యుద్ధనౌకలు ప్రయాణిస్తున్నట్టు, వాటిలోని ఒక దాంట్లో ట్రంప్, అమెరికా నేవీ అడ్మిరల్ నిల్చుని ఉన్నట్టు ఫోటో కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధ సన్నాహాలు మళ్లీ ప్రారంభమయ్యే సూచనల్లో భాగంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహుతో ట్రంప్ ఆదివారం ఫోన్‌లో చర్చించడం గమనార్హం. ఈ మేరకు ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసేందుకు అమెరికా, ఇజ్రాయెల్ ప్రణాళికలు రూపొందిస్తున్నాయని ఇజ్రాయెల్ సైనికాధికారితోపాటు మరో అధికారి తెలిపారు. దీన్ని బట్టి నవంబర్ వరకు యుద్ధం జ్వాలలు విస్తరిస్తాయన్న ఆందోళన ప్రపంచ దేశాల్లో నెలకొంటోంది. ఈ సంక్షోభం నివారించాలంటే భారత్, చైనా, జపాన్, దక్షిణి కొరియా, దేశాలు చొరవ తీసుకుని త్రైపాక్షిక చర్చ సాగించే అవకాశం ఉందని, దీనివల్ల హార్మూజ్ జలసంధిని తెరిపించే మార్గం ఏర్పడుతుందని మూడీస్ రేటింగ్స్ తన నివేదికలో అంచనా వేసింది. మార్చి నుంచి ఇరాన్ హార్మూజ్ జలసంధిని దిగ్బంధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ జలసంధి ద్వారా 90 శాతం నౌకా రవాణా ఆగిపోయింది. భారత్ దిగుమతి చేసుకునే ముడి చమురు లో 46 శాతం ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. జలసంధిని తెరిచేవరకు బ్యారెల్ బ్రెంట్ రకం ముడి చమురు ధర 90 నుండి 110 డాలర్ల వంతున ధర పెరిగే పరిస్థితి ఉంటుందని అంచనా. ఈ విపత్కర పరిస్థితిని అంచనా వేసిన భారత్ గల్ఫ్ దేశాలనుంచి చమురు నౌకలను రప్పించుకోవడంలో ఎదురువుతున్న ప్రతిబంధకాలను దౌత్య చర్చల ద్వారా నివారించుకొనే ప్రయత్నాలకు ముమ్మరం చేసింది. 20 వేల మెట్రిక్ టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి)తో మార్షల్ ఐలాండ్ జెండాతో ఉన్న ట్యాంకర్ హార్మూజ్ జలసంధిని దాటి శనివారం (మే 16) గుజరాత్‌లోని కాండ్లా నౌకాశ్రయానికి చేరుకోవడం చెప్పుకో తగ్గది. ఖతార్ నుంచి బయలుదేరిన ఈ నౌక మే 13న హార్మూజ్ జలసంధిని దాట గలిగింది. 46,427 టన్నుల ఎల్‌పిజితో నిండిన మరో నౌక 'సన్‌షైన్' గురువారమే హార్మూజ్ జలసంధిని దాటింది. హార్మూజ్ జలసంధిలో భారతీయ నౌకలపై ఇటీవల దాడులు జరగడం, నావికా సిబ్బంది ప్రమాదంలో పడడం తెలిసిందే. దీనిపై ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సామాజిక మండలి ప్రత్యేక సమావేశంలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. హార్మూజ్ జలసంధి దిగ్బంధాన్ని దృష్టిలో పెట్టుకొని భారత్ ప్రధాని మోడీ యుఎఇ పర్యటనలో ఈ సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం గురించి చర్చలు జరిపారు. ా్రీంశీ =ఘ్రుస - ప్రాణాంతక వైరస్‌లపై అలసత్వమేల? మన దేశంలో వ్యూహాత్మక చమురు నిల్వలు అరకొరగా ఉండడంతో యుఎఇతో చమురు నిల్వల పెంపునకు ఒప్పందం కుదుర్చుకోగలిగారు. మన పెట్రోలియం నిల్వల్లో యుఎఇ భాగస్వామ్యాన్ని 3 కోట్ల బ్యారెళ్లకు చేర్చే ఒప్పందం కుదరడం ఎంతయినా ముదావహం. ప్రస్తుతం 3.9 కోట్ల బ్యారెళ్ల భూగర్భ చమురు నిల్వలను భారత్ నిర్వహిస్తోంది. ఇప్పుడు యుఎఐతో ఒప్పందం వల్ల ఆ సామర్థ్యాన్ని మరో 4.6 కోట్ల బ్యారెళ్లకు పెంచుకోవడానికి వీలవుతుంది. భారత్‌కు అవసరమైన ఎల్‌పిజిలో 40 శాతం యుఎఇ నుంచే వస్తోంది

## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

### యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ క్లళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత ఓటింగ్ లభించలేదు. డెమోక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యూఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో తెలిపారు. దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది. ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు. ఓటింగ్ సందర్భంగా డెమోక్రటిక్ సెనెట్ చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలపై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. 'ఈ అధ్యక్షుడు నిండుగా తూటాలున్న తుపాకీతో ఆడుకుంటున్న చిన్నపిల్లాడిలా ఉన్నాడు' అని వ్యాఖ్యానించారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## మెటాలో భారీగా ఉద్యోగుల తొలగింపు

న్యూఢిల్లీ,మే20 : ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాలో ఉద్యోగ తొలగింపులు ప్రారంభమయ్యాయి. సంస్థ తొలుత తమ ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హోమ్ చేయాలని చెప్పి.. సడన్‌గా లేఆఫ్ మెయిల్స్ పంపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ విషయం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సింగపూర్, యూఎస్, యూకే వంటి ప్రాంతాల్లోని ఉద్యోగులకు తొలుత ఇంటినుంచే పని చేయాలని కంపెనీ తెలిపింది. అందుకు వారు సిద్ధమవుతుండగా.. సరిగ్గా తెల్లవారుజామున ప్రభావిత ఉద్యోగులకు లేఆఫ్ మెయిల్స్ పంపింది. ఎలాంటి గందరగోళం జరగకుండా ఉండేందుకు సంస్థ ఇలాంటి చర్యలు తీసుకున్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యపై నెట్టింట తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక, మెటా తన సింగపూర్‌లోని టీమ్‌కు తొలుత ఈ మెయిల్స్ పంపించింది. ఉదయం 4 గంటలకు భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 1:30 గంటలకు వారికి అవి అందాయి. ఈ తొలగింపులకు ముందు ప్రపంచవ్యాప్తంగా మెటాలో దాదాపు 78 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా 10 శాతం అంటే.. దాదాపు 8,000 మందిని ఉద్యోగం నుంచి తొలగించనుంది. ఇందులో ఎక్కువగా ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలు ప్రభావం కానున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈ ఏడాది చివర్లో కంపెనీ మరికొన్ని తొలగింపులు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. 7వేల మందిని ఏఐ విధుల్లోకి మార్చనున్నట్లు మెటా హెచ్‌ఆర్ చీఫ్ జానెలలె గేల్ ఇప్పటికే తెలిపారు.


## టిడిపి మహానాడులో 19 తీర్మానాలు

### తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు
### తీర్మానాల కమిటీ సభ్యుడు సోమిరెడ్డి వెల్లడి

అమరావతి : రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వీటిలో తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు ఉంటాయన్నారు. తొలిసారిగా అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు. ఈ మేరకు మిగతావి ఏపీకి సంబంధించిన తీర్మానాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీపై విమర్శలు గుప్పించారు సోమిరెడ్డి. గత రెండేళ్లుగా ఏపీలో పౌరులందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొనియాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు.

## అసుర భంజనం అమర రంజనం

శుక ఉవాచ- పరీక్షిన్మహారాజా! ఒకనాడు అరిష్టుడు (మూర్తీభవించిన అశుభం, ఉపద్రవం) అనే అసురుడు అచ్యుతు-కృష్ణునికి అరిష్టం కలిగించాలని వృషభ రూపం ధరించి, అహంకారంతో మహా వేగంగా నందవ్రజం- మందపై అమాంతంగా విరుచుకుపడ్డాడు. గొల్లలూ, ఎద్దులూ, ఆవులూ, దూడలూ సర్వం చెల్లాచెదరు కావడం వల్లవ వీరుడు హరి పరికించాడు. తల్లడ పడి గొల్లలందరూ శౌరిని శరణు వేడారు. నందుపట్టి దానవుని కొమ్ములు పట్టి వానిని మట్టి కరిపించి, వాని కొమ్ము పీకి దానితోనే వాణ్ని చితకకొట్టాడు. అసురుడు పస చెడి ఉసురులు- ప్రాణాలు విడిచాడు. విబుధులు- వేల్పులు హరిపైవిరివిగా విరుల వానలు కురిపించారు. 'వృషః, వృషభః' అనగా ఇహ- పర సర్వసుఖ ఫలాలను వర్షించే 'ధర్మం'. ఇక్కడ ధర్మంగా చలామణి అయ్యే అధర్మమే వృషభాసురుడు. ధర్మ ఆభాస, ధర్మంగా తోచే అధర్మం- మేక వన్నె పులి, పయోముఖ విషకుంభం! భగవద్, భక్తి విరుద్ధ ధర్మంలో అసురత్వం నివాసముంటుంది. బలరామకృష్ణులు నందగోకులం- బృందావనంలో భద్రంగా ఉన్నారని నారద మునీంద్రుని వలన విన్న, హింసకు మారుపేరైన కంసుడు దేవకీ వసుదేవులను ఇనుప సంకెళ్లతో బంధించాడు. రామకేశవులను హత మార్చడానికి కేశి అనే రేగాము- రాక్షసుని గోకులానికి పంపాడు. అనంతరం మంత్రులను, మావటి వాంద్రను, చాణూర ముష్టికులనే దుష్టులైన మల్లయోధులను పిలిపించి వారితో ఇలా పలికాడు.



ఆధ్యాత్మికం

# జిల్లా వ్యాప్తంగా భారీ నాకాబంది తనిఖీలు...

● నెల్లికుదురులో 2.5 కిలోల గంజాయి స్వాధీనం, ముగ్గురు అరెస్ట్







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్-డివిజన్ల పరిధిలో భారీ నాకాబందీ, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టడం, రౌడీ షీటర్లు మరియు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టడం ప్రధాన లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు మరియు సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. మహబూబాబాద్ మరియు తొర్రూరు సబ్-డివిజన్ల పరిధిలో కలిపి మొత్తం 3485 వాహనాలను తనిఖీ చేశారు. మహబూబాబాద్ సబ్-డివిజన్ పరిధిలో డిఎస్పీ, 4 సీఐలు, 18 ఎస్.ఐలు, 100 మంది పోలీస్ సిబ్బందితో 1985 వాహనాలను తనిఖీ చేయగా, నంబర్ ప్లేట్లు లేని 74 వాహనాలను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అలాగే తొర్రూరు సబ్-డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక నాకాబందీలో 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో 12 మంది ఎస్సైలు, 4 మంది సీఐలు,డీఎస్పీ పాల్గొని 1500 వాహనాలను తనిఖీ చేశారు. ఈ నాకాబందీ సందర్భంగా నెల్లికుదురు ప్రాంతంలో నిర్వహించిన తనిఖీలలో ఒక కారులో సుమారు 2.5 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, గంజాయి తరలింపుకు ఉపయోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ స్వయంగా మహబూబాబాద్ పట్టణంలోని మూడు కోట్ల సెంటర్ మరియు ధరణి హాస్పిటల్ సమీపంలోని నాకాబందీ పాయింట్లను పరిశీలించి విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.

**ప్రజలకు సూచనలు:** గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అత్యవసర నంబర్లు : జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 8712656999, అత్యవసర సహాయం: డయల్ 100.

# ఆన్‌లైన్ ఫార్మసీల నిర్మూలన, నకిలీ మందుల నివారణే ధ్యేయం

● అఖిల భారత కెమిస్ట్స్ సమ్మె జయప్రదం ● కరీంనగర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. రామ్ మోహన్



**కరీంనగర్ టౌన్, మే20(ది క్రైమ్ న్యూస్):** మందుల ఆన్‌లైన్ అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా చేపట్టిన అఖిల భారత కెమిస్ట్స్ సమ్మెకు కరీంనగర్ జిల్లాలో మద్దతు లభిస్తోందని కరీంనగర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. రామ్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ యొక్క ప్రధాన డిమాండ్లను మీడియాకు వివరించారు.ఆన్‌లైన్ విక్రయాల నిషేధం,ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న మందుల ఆన్‌లైన్ అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలి. కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అడ్డగోలు, భారీ డిస్కౌంట్లను అరికట్టి చిన్న వ్యాపారులను కాపాడాలి. మార్కెట్లోకి వస్తున్న నకిలీ మందులను అరికట్టి ప్రజారోగ్యాన్ని రక్షించాలి.సమ్మెకు సంబంధించిన సమస్యలు, డిమాండ్లపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ (సీపీ)లను కలిసి వినతిపత్రాలు సమర్పించినట్లు రామ్ మోహన్ తెలిపారు. అలాగే స్థానిక డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా సంప్రదించామని, కెమిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సమ్మె కారణంగా రోగులకు, ప్రజలకు కలిగే తాత్కాలిక అసౌకర్యానికి అసోసియేషన్ తరఫున తీవ్రంగా విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తు ప్రయోజనాల కోసమే ఈ పోరాటం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ న్యాయమైన సమ్మెకు జిల్లాలోని అన్ని హోల్‌సేల్, డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీలు పూర్తి మద్దతు ప్రకటిస్తూ స్వచ్ఛందంగా పాల్గొంటున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ సంస్థ జె.ఎస్. షిండే అధ్యక్షుడు ఏఐఓసీడీ రాజీవ్ సింఘాల్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికె. మహేష్ కోశాధికారి, తొడుపునూరి రాజు ప్రధాన కార్యదర్శి, పెండెం కృష్ణ కుమార్ కోశాధికారి, తదితరులు పాల్గొన్నారు.

# వెలిచాల రాజేందర్రావు ఇంటి నుంచి నిరసన కార్యక్రమానికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

● కేంద్ర ప్రభుత్వ వైఖరి పై కదం తొక్కిన నాయకులు





**కరీంనగర్ టౌన్, మే20(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో వారి ఇంటి నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దాదాపు 300 మంది తరలి వెళ్లారు. కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు ఉపసర్పంచ్ లు మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రతినిధులు వెలిచాల అభిమానులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. తీగల గుట్టపల్లి లోని వెలిచాల రాజేందర్ రావు ఇంటి నుంచి పెద్ద సంఖ్యలో వాహనశ్రేణితో బయలుదేరి గీతా భవన్ చౌరస్తాలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. ఇందిరా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఎడ్ల బండి ర్యాలీ రిక్షా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. పశ్చిమబెంగాల్ కేరళ అస్సాం తమిళనాడు శాసనసభ ఎన్నికల తర్వాత కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నిత్యవసర సరుకులు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. తొందరలోనే కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముఖ్యులు కార్పొరేటర్లు సర్పంచులు ఉపసర్పంచ్ మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళా నాయకులు డివిజన్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20 (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సిరోలు మండలం మన్నెగూడెం, మరిపెడ లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ (ఫ్యాక్స్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలు ప్రస్తుతం నిల్వ ఉన్న వివరాలు మిల్లులకు గోదాములకు పంపిన ధాన్యం వివరాల ఇన్వార్డ్ అవుట్ వార్డు రిజిస్టర్ ను, ట్యాబెట్ ఎంట్రీ, మాస్టర్ రైతులు , వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఇప్పటికే మక్క జొన్న, ధాన్యం కొనుగోళ్ల లో ప్రత్యేక అధికారులు, తహసీల్దారులను నియమించడం జరిగిందని వారి పర్యవేక్షణలో ప్రతి ఒక్కరు ఒక కేంద్రానికి నిబద్ధత కలిగిన అధికారిని నియమించి ప్రతినిత్యం కొనుగోలు రవాణా విషయాలలో వేగంగా పనిచేస్తూ లక్ష్యాలను చేరుకునే దిశగా ఉన్నారని అదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. రైతులకు ఇబ్బంది కలిగే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉండాలని, గన్నీ సంచులు, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని, లోడింగ్ అన్లోడింగ్ లో వేగం పెంచాలని, సాధ్యమైనంత త్వరగా స్థానిక వాహనాలను హమాలీలను సమకూర్చుకొని ధాన్యాన్ని తరలించాలన్నారు, జిల్లాలో సరిపడంతా ప్రదేశాలు మిల్లులు, గోదాములలో ఉందని లారీ కాంట్రాక్టర్స్ ఆ దిశగా తరలించాలని సూచించారు, ఈ పర్యటన లో కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన రాజు, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, పౌరసరఫరాల శాఖ అధికారి రమేష్, డిస్టిక్ మేనేజర్ నరసింహారావు, సిరోలు, మరిపెడ మండలాల తహసిల్దార్లు కృష్ణవేణి, పున్నం చందర్, తదితరులు ఉన్నారు.

# రామగుండం ఫర్టిలైజర్ కంపెనీలో భారీ అక్రమాలు

అక్రమ టెండర్ల స్కామ్ బహిర్గతం చేస్తాం

ఆర్ ఎఫ్ సీ ఎల్ లో కార్మికుల దోపిడి మహేందర్ గౌడ్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఆర్ఎఫ్‌సీఎల్ కంపెనీలో కార్మికుల దోపిడీతో పాటు భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని ఎన్‌హెచ్ఆర్‌సీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మహేందర్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కంపెనీ ప్రారంభమైన నాటి నుంచి ఉద్యోగాల పేరిట నిరుపేదలను నమ్మించి మోసం చేస్తున్నారని, ప్రస్తుతం సరిపడా కార్మికులు లేకపోయినా తక్కువ మంది కార్మికులతోనే అధిక పనిభారం మోపుతున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై మేనేజ్‌మెంట్ ఎలాంటి స్పందన చూపడం లేదని విమర్శించారు. కంపెనీలోని డ్రమ్ములు, స్క్రాప్, పాత మెటీరియల్, ఎలక్ట్రానిక్ మోటార్లు, గ్యాస్ కట్టర్స్, కంట్రోల్ వాల్వ్, పైపులు, కేబుల్స్, నట్‌బోల్ట్స్ వంటి వస్తువులను ఎలాంటి అధికారిక టెండర్లు పిలవకుండా అక్రమ టెండర్ల ద్వారా ఎగుమతి చేస్తున్నారని, ఈ వ్యవహారంలో అన్ని విభాగాల అధికారుల సహకారం ఉందని ఆరోపించారు. వీటికి సంబంధించిన ఎలాంటి టెండర్ వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. స్టోర్స్, పర్చేస్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, హెచ్ఆర్, సివిల్, సేఫ్టీ అండ్ ఫైర్, ఫైనాన్స్ విభాగాల అండదండలతో ఈ భారీ స్కామ్ కొనసాగుతోందని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆర్‌టీఐ ద్వారా సమాచారం కోరుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కావాలనే తప్పుడు సమాచారం ఇస్తూ అసలు విషయాలను దాటవేస్తున్నారని, అక్రమాలను కప్పిపుచ్చేందుకే ఇలా చేస్తున్నారని ఆరోపించారు. అయితే ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై అన్ని ఆధారాలను సేకరించి త్వరలోనే ఢిల్లీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని, ఆర్ఎఫ్‌సీఎల్‌లో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేస్తామని తెలిపారు. తప్పుడు సమాచారం ఇచ్చి నిజాలను దాచిపెట్టిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని, చివరి వరకు పోరాడి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని మహేందర్ గౌడ్ పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పై మండిపడ్డ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత అశోక్...

ధరలు తగ్గించకపోతే బీజేపీ ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు

ఇంధన ధరల పెంపుతో పేద, మధ్యతరగతి ప్రజలపై మరింత భారం పడుతోంది




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20(ది క్రైమ్ న్యూస్):** పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఇంధన ధరల తగ్గింపుకోసం ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ ధరలను పెంచడం దారుణమని విమర్శించారు. మూడు రోజుల క్రితమే పెట్రోల్, డీజిల్ ధరలను మూడు రూపాయలు పెంచిన కేంద్ర ప్రభుత్వం, మంగళవారం మరోసారి లీటరుకు 90 పైసలు పెంచడం ప్రజలపై మరింత భారాన్ని మోపే చర్య అని అశోకన్నా పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరిగి అన్ని రంగాలపై ప్రభావం పడుతుందని అన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు జీవన వ్యయాల పెరుగుదలతో ఆర్థికంగా కుంగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వాణిజ్య, గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరలను కూడా భారీగా పెంచి బీజేపీ ప్రభుత్వం ప్రజలపై కనికరం లేకుండా భారం మోపుతోందని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తోందని అశోకన్నా ఆరోపించారు. ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పని చేస్తున్నారని, గత 12 ఏళ్లుగా పేద ప్రజల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ నిరసించాలని పిలుపునిచ్చిన ఆయన, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీ ప్రభుత్వం ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

# అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి: రామగుండం సీఐ కృష్ణ

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పోలీసుల సూచన



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైన్ న్యూస్):** అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని రామగుండం సీఐ కృష్ణ కోరారు. బుధవారం రామగుండం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా రామగుండం సీఐ కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం కలిసి ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు రామగుండం మజీద్ టర్నింగ్ ప్రాంతం, స్మోకింగ్ జోన్లు, పాన్ షాపులు మరియు ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను పరిశీలించడంతో పాటు అక్కడి పరిస్థితులను పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలతో మాట్లాడి ఈ చెకింగ్ నిర్వహించడానికి గల కారణాలను వివరించారు. రామగుండం సీఐ కృష్ణ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం, నేరాలను ముందుగానే అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. రామగుండం ప్రాంతంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, నేరాలకు అవకాశం లేకుండా చేయడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని రామగుండం సీఐ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం ఎస్సై వెంకట్, నార్కోటిక్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ భారీ నిరసన...

- పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను ఖండిస్తూ ఎడ్ల బండి,రిక్షా ర్యాలీ
- కరీంనగర్ కలెక్టరేట్‌కు కాంగ్రెస్ ర్యాలీ, ఇంధన ధరల తగ్గింపుపై వినతి పత్రం అందజేత





**కరీంనగర్ టౌన్, మే20(ది క్రైమ్ న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను వ్యతిరేకిస్తూ నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్, కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పలువురు నేతలు హాజరయ్యారు.
ఈ సందర్భంగా డా.మేడిపల్లి సత్యం, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఎడ్ల బండ్ల పై ఎక్కి నిరసన తెలపగా, పార్టీ శ్రేణులు రిక్షా పై ద్విచక్ర వాహనాలను ఎక్కించి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించినారు.
అనంతరం జిల్లా కలెక్టర్ కి రాసిన వినతి పత్రమును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆకుల నరసయ్య తదితరులు అదనపు కలెక్టర్ కి అందజేశారు.
కార్యక్రమాన్ని ఉద్దేశించి డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ సామాన్యుల నడ్డి విరిచేలా పనిచేస్తోంది. ఇటీవల జరిగిన బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు శాసనసభ ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్ ఇంధన ధరలు పెరుగుతాయని తస్మాత్ జాగ్రత్త అని మా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ముందే హెచ్చరించారు. వారు చెప్పినట్లుగానే ఎన్నికలు ముగిసిన వారం రోజుల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ఇంధన ధరలను అమాంతం పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తోంది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం. అందుకే ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ నేడు కరీంనగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ పేద ప్రజల ఉసురు పోసుకోకుండా పెంచిన పెట్రోల్, డీజిల్ ఇంధన ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు, గతంలో యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారి నేతృత్వంలోని యూపీఏ సర్కార్ హయాంలో అంతర్జాతీయ స్థాయిలో బ్యారెల్ ధర ఇప్పటికంటే ఎక్కువ ఉన్నప్పటికీ సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని ఇంధన ధరలను పెంచలేదు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం కూడా అదేవిధంగా నడుచుకోవాలి. లేనిపక్షంలో మా అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేలా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తాం. ధరలు తగ్గించేంత వరకు మా పోరాటం కొనసాగుతుందని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున రాజేందర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఉప్పుల అంజనీ ప్రసాద్, చాంద్ పాషా, ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్ , ముత్యం శంకర్ గౌడ్, నునావత్ భాస్కర్ నాయక్, పర్వత మల్లేశం, చాడ గొండ బుచ్చిరెడ్డి, మడుపు మోహన్, గడ్డం విలాస్ రెడ్డి, పత్తి మధు, కామ్రెడ్డి రాంరెడ్డి, బానోతు శ్రావణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం శ్రీనివాస్ గౌడ్, పడాల అజయ్ గౌడ్, గుమ్మడి రాజకుమార్, వరాల నర్సింగం, రాచకొండ ప్రభాకర్, పడిశెట్టి భూమయ్య, అహమ్మద్ అలీ, గంగుల దిలీప్, అబ్దుల్ రహమాన్, నేహాల్ అహ్మద్, కంది తిరుపతిరెడ్డి, కూర నరేష్ రెడ్డి, బొడ్డుల విజయలక్ష్మి లక్ష్మణ్, సుద్దాల కమల్ గౌడ్, గుర్రం సంధ్యా తిరుపతి, తప్పట్ల రాజు, భోగొండ ఐలయ్య, నిమ్మల అంజయ్య,హాజీ, వసీం, గడప శ్రీనివాస్, బత్తిని చంద్రయ్య గౌడ్, బషీరుద్దీన్, మొలుగురు సదయ్య, పొనగంటి రవీందర్, వేల్పుల వెంకటేష్, వంగల విద్యాసాగర్, కర్రె పావని, ఫహాద్ , అంజయ్య, నాగుల సతీష్, కుంభాల రాజకుమార్, సుదర్శన్, కృష్ణ గౌడ్, గడ్డం శ్రీరామ్, అమీర్, కోడూరు రవీందర్ గౌడ్, కోట శంకర్, శిల్ప, మాజీద్ అలీ ఖాన్, శ్రీరాముల రమేష్, మన్నె జ్యోతి, పెంట శేఖర్, మూల జైపాల్, లాయికు, చిట్టు మల్ల రవీందర్, ఇమ్రాన్, మాలోతు మహాలక్ష్మి, ముల్కల కవిత, ముక్క భాస్కర్, ఆరిఫ్, కలిముద్దీన్, హస్తపురం తిరుమల, అందే శంకర్, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పాషా , పోరండ్ల రమేష్, కొల గాని అనిల్, మూల కృష్ణారెడ్డి, కంకణాల అనిల్, చిట్టుమల్ల రవీందర్, నూనె గోపాల్ రెడ్డి, తోట అంజయ్య, హస్త పురం రమేష్, మీసారామాదేవి, హస్త పురం తిరుమల, మాదాసు శ్రీనివాస్, షబానా మహమ్మద్, ఊకంటి రవీందర్ రెడ్డి, కలిముద్దీన్, కొండా హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు ఛేదన

**మధిర ప్రతినిధి మే 20 (ది క్రైమ్ న్యూస్):** మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం ఓపెన్ వెంచర్ ప్రాంతంలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. 16.05.2026 తేదీ ఉదయం 04:00 గంటలకు గోపిశెట్టి సాయిరామ్ సాయి, తన అక్క గోపిశెట్టి కల్పన (28), నివాసం మేదూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా, కనిపించడం లేదని కల్పన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ప్రతిరోజూ మేదూరు నుండి మధిరకు విధులకు వెళ్లేది. 15.05.2026 ఉదయం విధులకు వెళ్తున్నానని ఇంటి నుండి బయలుదేరిన ఆమె ఆ రోజు కార్యాలయానికి హాజరు కాలేదని సహోద్యోగి ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అదే రోజు యార్లగడ్డ చెన్నారావు అనే వ్యక్తి "మీ అక్క నా దగ్గర ఉంది, మాట్లాడుకోవాలి' అంటూ ఫోన్ సందేశం పంపినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టగా, కృష్ణాపురం గ్రామ శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో కల్పన మృతదేహం లభ్యమైంది. ఆమె మెడ మర నోటి చుట్టూ చున్నీ బిగించి హత్య చేసినట్లు గుర్తించారు. ఇట్టి విషయం పై మధిర రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుచేసినారూ దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా, నిందితుడు యార్లగడ్డ అంకుశరావు ఏ చెన్నారావు (30), కనుమూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా వాసి, మృతురాలితో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు వెల్లడైంది. వ్యక్తిగత సంబంధాల విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నట్లు విచారణలో తేలింది.కేసు నమోదు అనంతరం నిందితుడు కోసం (3) ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడుని అదుపులోకి తీసుకోడం జరిగింది. 15.05.2026 న నిందితుడు మృతురాలిని తన ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం సమీపంలోని ఏకాంత ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో, తమ సంబంధం గురించి తన భార్యకు చెబుతానని మృతురాలు హెచ్చరించడంతో, కోపోద్రిక్తుడైన నిందితుడు చున్నీతో ఆమె మెడ బిగించి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. 20.05.2026 తేదీన అంబరుపేట వెంచర్ ప్రాంతంలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నారు. ఈ కేసును వైరా ఏసిపి సాదుల సారంగపాణి పర్యవేక్షణలో మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్ మధు మధిర రూరల్ ఎస్ఐ శ్రీమతి బి. లక్ష్మీ భార్గవి సిబ్బంది సమర్ధవంతంగా దర్యాప్తు చేసి కేసును ఛేదించారు. వ్యక్తిగత సంబంధాల పేరుతో మోసపోయే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పరిచయాలు, వ్యక్తిగత సంబంధాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద ప్రవర్తన గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఏకాంత ప్రాంతాలకు వెళ్లడం, వ్యక్తిగత విషయాలపై వివాదాలు తీవ్రరూపం దాల్చే పరిస్థితులను నివారించాలి. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలు తలెత్తినప్పుడు చట్టపరమైన సహాయం తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తును సారంగపాణి ఏసిపి వైరా పర్యవేక్షణలో మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మి భార్గవి మరుయు సిబ్బంది ఈ కేసును చేదించారు.

# రత్నాపూర్ లో హౌసింగ్ డీఈ పర్యటన గృహాల తనిఖీ

### మంథని ఏరియా హౌసింగ్ డి.ఈ గులాం దస్తగిర్



**రామగిరి, మే 20(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో బుధవారం రామగుండం, మంథని ఏరియా హౌసింగ్ డి.ఈ గులాం దస్తగిర్ పర్యటించారు. గ్రామములో నిర్మితమవుతున్న పలు గృహాలను పరిశీలించారు ఇందిరమ్మ గృహాల నిర్మాణం తెలంగాణ అవతరణ దినోత్సవం మైన జూన్ రెండవ తేదీలోగా పూర్తి చేయాలని కోరారు. మొదటి విడత రూ.లక్ష, రెండో విడత రూ.లక్ష, మూడో విడత రూ. 1.40 లక్షలు, నాలుగో విడత రూ.లక్ష, ఈజీఎస్ కింద రూ.60 వేలు పేమెంట్ పడుతుందని ఆయన తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి మొత్తం 5 లక్షలు ప్రభుత్వము ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వము కొన్ని మార్పులు చేసి బిల్లు పేమెంట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఇంటి చుట్టూ ప్లాస్టింగ్ చేయడము, రెండు దర్వాజాలు పెట్టడం, చుట్టూ తెల్ల కలర్ వేయడము పూర్తి చేస్తే రూ. ఒకటి రూ1.40 లక్షల పేమెంట్, ఆఖరి బిల్లుగా చేయడం జరుగుతుందని తెలిపారు. రత్నాపూర్ లో 328 గృహాలకు మంజూరు ఇవ్వగా, 231 మంది లబ్ధిదారులు నిర్మించకపోవడం వలన గృహాల ప్రొసీడింగులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రద్దు చేశారని ఆయన తెలిపారు. 97 గృహాలు నిర్మాణము జరుగుతుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారు నికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈయన వెంట స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, హౌసింగ్ ఏఈ ఎన్.రేఖ, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేవలం రూ.20తో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి బయటపడొచ్చు.. ఎలాగో తెలుసా?

శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయదు. దీంతో రకరకాల సమస్యలు మొదలవుతాయి. యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి వేళ్ల కీళ్లలో ఇరుక్కుపోయి తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. అంతేకాకుండా దీని వల్ల అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో శరీరం నుంచి యూరిక్ యాసిడ్‌ను తొలగించడానికి కొన్ని ఆహార అలవాట్లు మార్చుకుంటే ఈ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్‌ను తగ్గించగల 5 ప్రభావవంతమైన హోమ్ రెమెడీస్ ఇవే.. ఉసిరికాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేటరీని నివారించడమే కాకుండా, ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. కాబట్టి ప్రతి రోజూ కనీసం ఒక ఉసిరికాయను తినడం అలవాటు చేసుకోవాలి. ఎండిన కొత్తిమీర ఆకులు శరీరం నుంచి యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో సహాయపడతాయి. కొత్తిమీర ఆకుల్లో యూరిక్ యాసిడ్ ను మూత్రంతో తొలగించే గుణాలు ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిన వ్యక్తులు కొత్తిమీర టీ లేదా కొత్తిమీర నీటిని తీసుకుంటే మంచిది. యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో వేప ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. వేపలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇది వాపును తగ్గిస్తుంది. అలాగే యూరిక్ యాసిడ్ సమస్యను నయం చేస్తుంది. వేప శరీరం మొత్తం నిర్విషీకరణలో కూడా బాగా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో చేపలు తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించుకోవచ్చు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. దీని కారణంగా టాక్సిన్స్ తొలగిపోతాయి. ఫలితంగా యూరిక్ యాసిడ్ శరీరం నుంచి సులభంగా బయటికి పోతుంది. ఆయుర్వేదంలో కరక్కాయ (మైరోబాలన్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో నిర్విషీకరణ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని టాక్సిన్స్, యూరిక్ యాసిడ్‌లను సులువుగా బయటకు పంపుతుంది. మైరోబాలన్ తీసుకోవడం జీర్ణక్రియకు కూడా మంచిది. దీని సహాయంతో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. అలాగే గట్ సమస్యలు కూడా నయమవుతాయి.



# ఖని లో దివ్యాంగులకు త్రి చక్ర వాహనాల పంపిణీ: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మోటరైజ్డ్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 20 మంది లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఉచిత వాహనాల పంపిణీ ద్వారా దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి, వారి స్వావలంబనకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# బోనకల్ మండల సర్పంచ్ల సన్మాన కార్యక్రమానికి ఎస్సైకు ఆహ్వానం పలికిన నవ శకం సభ్యులు





**మధిర ప్రతినిధి మే 20 (ది క్రైమ్ న్యూస్):** మధిర నియోజకవర్గ బోనకల్ మండల కేంద్రంలో ఉన్న వివిఆర్ గార్డెన్లో బోనకల్ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని పి గెట్ టు గెదర్‌లో పాల్గొని విజయవంతం చేయాలని నవ శకం ఫౌండర్ మేకల రమేష్ బుధవారం నాడు పత్రిక ప్రకటనగా మాట్లాడుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రావలసిందిగా బోనకల్ ఎస్ఐ వెంకన్నని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. అంతే కాకుండా బోనకల్ మండలం నవశకం అధ్యక్షులు తోటపల్లి సురేష్ మండల ఉపాధ్యక్షులు కర్ణం నవశకం సభ్యులు పుల్లారావు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కపిల్ విద్యా వారధి సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అర్హత పరీక్ష





**కరీంనగర్ టౌన్, మే20(ది క్రైమ్ న్యూస్):** పదవ తరగతి పూర్తి చేసుకుని ఆర్థిక ఇబ్బందుల వల్ల పై చదువులకు దూరమవుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకునేందుకు కపిల్ విద్యా వారధి సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్లోనిశ్రీ సరస్వతి శిశు మందిర్ లో పదో తరగతిలో 520 కి పైన మార్కులు సాధించిన విద్యార్థులకు అర్హత పరీక్షను నిర్వహించారు. ఇట్టి అర్హత పరీక్షలకు గాను 19 జిల్లాల నుండి 917 మంది అప్లై చేసుకోగా వీరిలో 596 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు ఈ సందర్భంగా కపిల్ విద్యా వారధి నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు 'కపిల్ విద్యా వారధి' ఆసరా, అండగా నిలవడానికి అర్హత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అర్హత పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థుల పై చదువుల కోసం , జీవితంలో నిలదుక్కుకునే వరకు కపిల్ విద్యా వారధి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

# బహిరంగంగా చెత్త వేస్తే భారీ జరిమానాలు

**నల్గొండ ప్రతినిధి, మే 20 (ది క్రైమ్ న్యూస్):** హాలియా మునిసిపాలిటీ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు పురపాలక సంఘం హాలియా పరిధిలో వర్తక వ్యాపారులు, దుకాణదారులు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని, తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని పలుమార్లు నోటీసులు, పత్రికల ద్వారా అవగాహన కల్పించినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో అంగడి బజార్, మిర్యాలగూడ రోడ్, సాగర్ రోడ్ ప్రాంతాల్లో రోడ్లపై మరియు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వర్తక వ్యాపారులకు మొదటిసారి హెచ్చరికగా ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించినట్లు తెలిపారు. ఇకపై ఇదే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే రూ.5000 జరిమానాతో పాటు షాపు లైసెన్సును కూడా రద్దు చేస్తామని కమిషనర్ కే. రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో వేగంగా మొక్కజొన్న కొనుగోళ్లు

• జిల్లా వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 10,089 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి • బుధవారం ఒక్కరోజే సుమారు 1,600 మెట్రిక్ టన్నుల పంట సేకరణ • రవాణా కోసం 110 వాహనాలు, 91 ట్రాక్టర్లు, 19 లారీలు, డీసీఎంలు • జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్లు అత్యంత పారదర్శకంగా, వేగంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. మే 20, 2026 నాటికి జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్ల తాజా పరిస్థితిని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 23,000 మెట్రిక్ టన్నుల (మీం) మొక్కజొన్నను సేకరించాలని అంచనా వేయగా, ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 10,089 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని, కేవలం ఈరోజు ఒక్కరోజే సుమారు 1,600 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వివరించారు.మొత్తం అంచనా వేసిన మొక్కజొన్న కొనుగోలు: 23,000 మెట్రిక్ టన్నులు, ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొక్కజొన్న: 10,089 మెట్రిక్ టన్నులు, ?ఈరోజు జరిగిన కొనుగోలు సుమారుగా 1,600 మెట్రిక్ టన్నులు, ?జిల్లాలో అందుబాటులో ఉన్న మొత్తం నిల్వ సామర్థ్యం 23,000 మెట్రిక్ టన్నులు రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ నిల్వ కేంద్రాలు, మార్కెట్ కమిటీలలో తగిన సామర్థ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఏఎంసీ, ఓదెల, పోత్కపల్లి, శ్రీరాంపూర్, కూనారం తదితర 9 కొనుగోలు కేంద్రాల పరిధిలో రవాణా వ్యవస్థను మరింత వేగవంతం చేస్తున్నామని, కొనుగోలు కేంద్రాల నుండి గోదాములకు మొక్కజొన్నను తరలించేందుకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా మొత్తం 91 ట్రాక్టర్లు, 19 లారీలు/డీసీఎంలు (మొత్తం 110 రవాణా వాహనాలు)



నిరంతరం సేవలందిస్తున్నాయని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాగునీరు, నీడ సదుపాయాలు కల్పించాలని, రవాణాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు..

• ధాన్యం కొనుగోలుపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు... • గతంలో రైతన్నల నడ్డి విరిచింది బిఆర్ఎస్ కాదా..? • అక్రమ దందాలు మీకు తెలిసినంత మాకెవ్వరికి తెలియదు.. • మనోహర్ రెడ్డి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి • పార్టీలకు అతీతంగా పని చేస్తున్నాం.. • నియోజకవర్గంలో పారదర్శకంగా కొనుగోలు ప్రకియ • ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు


**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ధాన్యం కొనుగోలుపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదని ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించేది లేదని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణ రావు మాట్లాడుతూ రైతన్నల విషయంలో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు విషయంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయని వివరించారు. నిన్న మంగళవారం రోజున మనోహర్ రెడ్డి మాటలను వింటుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉన్నాయని వారి మాటలు ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని మా ప్రభుత్వంపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడే అర్హత మనోహర్ రెడ్డి కి లేదని వారి హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు పది నుండి పదిహేను కిలోల వరకు కోతలు విధించి రైతుల నడ్డి విరిచిన ఘనత వారిదే అని ఆ విషయం రైతులు కూడా ఎక్కడి వెళ్లినా చెబుతారని అన్నారు. రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లో పెద్దపల్లి నాలుగోవ స్థానంలో ఉందని గుర్తు చేశారు. మనోహర్ రెడ్డి గారికి తెలిసినంత అక్రమ దందాల గురించి మాకెవ్వరికి తెలియదని వారి ప్రభుత్వ హయంలో ఇసుక మాఫియా మరియు మట్టి అక్రమ దందాలు చేసింది ఎవరో అని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సాగునీరందిచక అరిగోస పెట్టీ అన్నదాతల ఆదాయానికి గండికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు టేలాండ్ ప్రాంతానికి కూడా సాగునీరు అందించి రైతన్న మోహంలో ఆనందం చూసామని రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట విషయంలో కూడా ఎలాంటి కోతలు లేకుండా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం సేకరించిన మక్కలకు మార్కెటింగ్ లేకున్నప్పటికీ నష్టాన్ని భరిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రజాప్రతినిధులు కొనుగోళ్లలో పూర్తి స్థాయిలో రైతులకు అన్యాయం చేశారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని మనోహర్ రెడ్డి గారు శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు మట్టి అక్రమ దందాలు చేసి వారి విద్యాసంస్థల్లో నిలువ చేసుకున్న విషయం కూడా ప్రజలకు తెలుసని గతంలో పెద్దపల్లి





పట్టణంలోని వ్యవసాయ గోదాం రేకులు కూడా ఎత్తుకుపోయిన ఘనత మాజీ ఎమ్మెల్యే దే అని ఇలా చెప్పుకుంటూ పోతే మీ లీలలు ఇంతా అంత కావని ఎద్దేవ చేశారు. మీరు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ వారికి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదని కేటీఆర్ మరియు హరీష్ రావు గార్ల ప్రమేయంతో ప్రజా ప్రభుత్వంపై లేని పోనీ ప్రెస్ మీటులు పెట్టీ విమర్శలు చేస్తామంటే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడక్కడ ఉన్న మీ తాబెదరులతో రైతులను మభ్యపెట్టి కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళాలు చేస్తామంటే సహించేది లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎండల తీవ్రత తారాస్థాయికి




**మంథని మే 21 (ది క్రైమ్ న్యూస్):** ఈ వేసవి సీజన్‌లో తొలిసారిగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల సెల్సియస్‌కు చేరువయ్యాయి. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భానుడు నిప్పులు చెరుగుతుండగా ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాల వారీగా అత్యధిక ఉష్ణోగ్రతలు: దిలావర్‌పూర్, నిర్మల్ - 46.5 ధర్మసాగర్, హనుమకొండ - 46.4 చొప్పదండి, కరీంనగర్ - 46.4 ఓదేల, పెద్దపల్లి - 46.4 రాయికల్, జగిత్యాల - 46.3 వడ్లకొండ, జనగామ - 46.3 పెనుబల్లి, ఖమ్మం - 46.3 కేబీ ఆసిఫాబాద్ - 46.3 కోటపల్లి, మంచిర్యాల - 46.3 బాల్కొండ, నిజామాబాద్ - 46.3 జైనాద్, ఆదిలాబాద్ - 46.2 పినపాక, భద్రాద్రి కొత్తగూడెం - 46.2 తొర్రూర్, మహబూబాబాద్ - 46.2 కోహెడ, సిద్ధిపేట - 46.2 మేళ్లచెరువు, సూర్యాపేట - 46.2 ఏటూరునాగారం, ములుగు - 46.1 కొనరావుపేట, సిరిసిల్ల - 46.1 కట్టంగూర్, నల్గొండ - 46 నల్లబెల్లి, వరంగల్ - 46 మొగుళ్లపల్లి, భూపాలపల్లి - 45.8 రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత కొనసాగనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. **ప్రజలకు సూచనలు:** ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు అవసరం లేకుంటే బయటకు వెళ్లకండి. ఎక్కువగా నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు తీసుకోండి. చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. తలకు గుడ్డ లేదా క్యాప్ ధరించి బయటకు వెళ్లాలి. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ యూసుఫ్ లల్లూ



**మంథని (ది క్రైమ్ న్యూస్):** న్యూస్ పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లూ బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమాన్‌పూర్ మండలంలోని పలు సామాజిక, అభివృద్ధి అంశాలపై మంత్రితో స్వల్పంగా చర్చించినట్లు సమాచారం.యువత అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి శ్రీధర్‌బాబు వివరించినట్లు తెలిసింది.

## కూనారం పరిశోధన కేంద్రంలో మే 23 నుండి విత్తన వారోత్సవాలు

**- జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలో భాగంగా, కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఈ నెల 23 నుండి 30 వరకు విత్తన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కూనారం పరిశోధన కేంద్రం కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కూనారం పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన అత్యుత్తమ రకం "కూనారం సన్నాలు కె.ఎన్.ఎమ్ 1638 పౌండేషన్ విత్తనం సుమారు 250 క్వింటాళ్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని,10 కిలోల విత్తన సంచి ధర రూ. 750 గా ఉందని, ఈ రకం విత్తనం కొనుగోలు చేయడానికి ఆసక్తి కలిగిన రైతులు ఈ నెల 22వ తేదీ నుండి అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నామని, ?పరిమిత పరిమాణంలో విత్తనాలు అందుబాటులో ఉన్నందున, ప్రాంతీయ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విత్తన బుకింగ్ ఇతర పూర్తి వివరాల కోసం 8333818202 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని డాక్టర్ బి. సతీష్ చంద్ర ప్రకటనలో పేర్కొన్నారు.

# కిషోర బాలికలకు ప్రత్యేక శిబిరం...






**జమ్మికుంట మే 20 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కిశోర బాలికలకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కిషోరా బాలికలకు మెప్మా, వావిలాల ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ మొలుగు చందన, డాక్టర్ మహోన్నత పటేల్ లు కిషోరా బాలికలకు పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 15-18 సంవత్సరాలు ఉన్న కిషోరా బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. బాలికలు విధిగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలన్నారు. బాలికలకు ఎటువంటి సందేహాలు ఉన్న నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్ వైజర్ అనిల్, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, కొండపాక సదానందం హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏ ఎన్ ఎం రాధ, మంజుల, రజిత, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, అర్పిలు, ఆశ వర్కర్లతో పాటు కిషోరా బాలికలు పలువురు పాల్గొన్నారు.

# బోడుప్పల్ వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- ఎస్ఎన్డీపీ పనులకు గ్రీన్ సిగ్నల్... - ఎంఎంసీ నుంచి నిధుల మంజూరు - కృతజ్ఞతలు తెలిపిన మాజీ మేయర్ అజయ్ యాదవ్**



**బోడుప్పల్:(ది క్రైమ్ న్యూస్):** గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎన్డీపీ పనులకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది.బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రత్యేక చొరవతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి స్టాండింగ్ కౌన్సిల్ ద్వారా తీర్మానం చేయించి నిధులను మంజూరు చేయడంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.బుధవారం మేడ్చల్--మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని మాజీ మేయర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలోని బృందం కలిసి కృతజ్ఞతలు తెలిపింది.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.110 కోట్లతో పనులు ప్రారంభిస్తున్నామని ప్రకటించినప్పటికీ ఆ పనులు ముందుకు సాగకుండా ఎక్కడికక్కడే నిలిచిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తాను నిరంతరం ప్రయత్నాలు చేసి ఎస్ఎన్డీపీ పనులకు నిధులు మంజూరు చేయించామని తెలిపారు. బోడుప్పల్ సర్కిల్ ప్రజలు ప్రతి వర్షాకాలంలో ఎదుర్కొంటున్న వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను వేగంగా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీదర్ బాబు, ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి షాపులో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి


**- డిసిపి వెంకటరమణ**



**హుజురాబాద్ మే 20 (ది క్రైమ్ న్యూస్):** ప్రతి షాపులో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని డిసిపి వెంకటరమణ సూచించారు. ఇటీవల దొంగతనాలు ఎక్కువగా కావడంతో మంగళవారం హుజురాబాద్ లోని పలు బంగారు షాపుల్లో సందర్శనలో భాగంగా ఆయన మాట్లాడారు. వేరే ప్రాంతాల నుంచి వచ్చేవారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. షాపులోకి వచ్చిన వారి వద్ద విధిగా ఆధార్ కార్డు తీసుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు కిరాయి ఇచ్చేవారు వారికి సంబంధించిన ఐడెంటి కార్డులు తీసుకోవడంతోపాటు పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. షాపులు మూసే సమయంలో ఒకటికి రెండుసార్లు తాళం సరి చూసుకోవాలన్నారు. అనుమానితులు భావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, సీఐ కరుణాకర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?

# మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన



ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!

కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు



కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి.

ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు. పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లిల్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

## వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.



## రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..

### క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు – ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిఠారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

## పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..

### ఈ సమస్యలున్న వారు తినకూడదంట..




పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

# స్పోర్ట్స్

# గిల్ వైఖరిపై రిషభ్ పంత్ సోదరి తీవ్ర అసంతృప్తి

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వైదొలిగిన తర్వాత టెస్టు జట్టు భవిష్యత్తు నాయకుడిగా రిషభ్ పంత్‌ను భావించారు. ఇందులో భాగంగానే అతడికి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. అయితే, అఫ్గానిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం ప్రకటించిన జట్టులో పంత్ స్థానంలో కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది. కేవలం ఫామ్ లేమి వల్లే పంత్‌ను తొలగించారని భావిస్తున్న తరుణంలో, దీని వెనుక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాజకీయాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరల్ అయ్యింది. పంత్ భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీగా మారుతాడోనని, గిల్ కావాలనే వెనుకనుంచి చక్రం తిప్పి వయసు పైబడిన కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్ స్థానంలో కూర్చోబెట్టాడనేది ఆ పోస్ట్ సారాంశం.సాధారణ అభిమానులు చేసే ఇలాంటి ఆరోపణలను అంతా కొట్టిపారేసేవారే, కానీ ఈ వివాదానికి రిషభ్ పంత్ సొంత సోదరి సాక్షి పంత్ తోడవడంతో కథ సరికొత్త మలుపు తిరిగింది. గిల్‌ను విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఒక రీల్‌ను సాక్షి పంత్ లైక్ చేయడం సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపించింది. పంత్ కుటుంబం కూడా గిల్ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉందనడానికి ఇదే నిదర్శనమని అభిమానులు భావిస్తున్నారు. అయితే ఈ రచ్చపై అటు పంత్ కానీ, ఇటు సాక్షి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. సాక్షి పంత్ చేసిన ఆ ఒక్క లైక్‌తో సోషల్ మీడియా వేదికగా పంత్, గిల్ అభిమానుల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉన్న పంత్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి



తొలగించడం ముమ్మాటికీ అన్యాయమని కొందరు వాదిస్తుంటే, గత కొంతకాలంగా ఇంగ్లాండ్ పర్యటన మినహా మిగిలిన సిరీస్‌లలో పంత్ ఘోరంగా విఫలమయ్యాడని, అందుకే సెలక్టర్లు సరైన నిర్ణయం తీసుకున్నారని మరికొందరు సమర్థిస్తున్నారు. మరోవైపు గిల్‌ను బద్నాం చేయడానికి కావాలనే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారంటూ గిల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో సంబంధం లేకపోయినప్పటికీ, జూన్ 6 నుంచి చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం బీసీసీఐ పూర్తిస్థాయి బలమైన జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన దేవదత్ పడిక్కల్‌తో పాటు హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ వంటి కుర్రాళ్లకు తొలిసారి చోటు దక్కింది. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలకు పనిభారం తగ్గించేందుకు విశ్రాంతి కల్పించారు.మైదానంలో ఆట కంటే కూడా ఇప్పుడు టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ రాజకీయాలు, ఆటగాళ్ల మధ్య విభేదాలు బయటకు రావడం భారత క్రికెట్ ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తోంది. కెప్టెన్సీ రేసు కోసం ఆటగాళ్ల మధ్య ఇలాంటి ప్రచ్ఛన్న యుద్ధాలు నడవడం జట్టు సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. మరి ఈ వివాదంపై బీసీసీఐ పెద్దలు లేదా సదరు ఆటగాళ్లు స్పందించి చెక్ పెడతారేమో చూడాలి.

## ఒక్క స్థానం కోసం 5 జట్ల మధ్య భీకర పోరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. లీగ్ దశ 24న ముగుస్తుంది. ఇప్పటి వరకు ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ప్లే ఆఫ్స్ చేరే నాలుగో జట్టు ఏదో తేలాల్సి ఉంది. మిగిలిన ఆ ఒక్క స్థానం కోసం ఏకంగా 5 జట్లు పోటీ పడుతున్నాయి. ప్లే ఆఫ్స్‌లో మిగిలి ఉన్న నాలుగో బెర్త్ కోసం రాజస్తాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య పోటీ నెలకొని ఉంది. లక్నోపై నెగ్గిన రాజస్తాన్ రాయల్స్ 14 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకోగా.. పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు చెరో 12 పాయింట్లతో ఉండగా.. కేకేఆర్ 11 పాయింట్లతో ఉంది.రాజస్తాన్, పంజాబ్, చెన్నై, ఢిల్లీ జట్లకు ఒక్కో మ్యాచ్ మిగిలి ఉండగా.. కేకేఆర్‌కు రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లే ఆఫ్స్‌లో మిగిలి ఉన్న నాలుగో బెర్త్ ఈ ఐదు జట్లలో ఒకదానికి దక్కే ఛాన్స్ ఉంది. అధికారికంగా 5 జట్లు రేసులో ఉన్నా.. ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను బట్టి చూస్తే ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఒక జట్టుకే ఎక్కువగా ఉన్నాయి.రాజస్థాన్ రాయల్స్ 14 పాయింట్లతో ప్రస్తుతం 4వ స్థానంలో ఉంది. ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ముంబై ఇండియన్స్‌తో మే 24న పోరు ఉంది. ఇందులో నెగ్గితే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా రాజస్తాన్ రాయల్స్ నేరుగా ప్లే ఆఫ్స్ చేరుతుంది. అయితే ముంబైని ఓడించడం అంత సులభం కాదు. ఇక 5వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 13 పాయింట్లతో ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ తన చివరి మ్యాచ్‌ను ఈ నెల 23న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది. ఇందులో నెగ్గితే 15 పాయింట్లకు చేరుకుంటుంది. అప్పుడు చెన్నై, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తమ చివరి మ్యాచ్‌ల్లో నెగ్గినా ప్లే ఆఫ్స్‌కు చేరవు. ఎందుకంటే చెన్నై, ఢిల్లీ జట్లు చివరి మ్యాచ్‌ల్లో నెగ్గితే 14 పాయింట్లకు చేరుకుంటాయి. కానీ, పంజాబ్ ఖాతాలో 15 పాయింట్లు ఉంటాయి.ఇక కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే చివరి రెండు మ్యాచ్‌ల్లో తప్పక నెగ్గాల్సి ఉంది. ముంబైతో ఈ నెల 20న ఆడనుంది. అనంతరం 24న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో కేకేఆర్ నెగ్గాలి. ఒక్క దాంట్లో ఓడినా ప్లే ఆఫ్స్ నుంచి తప్పుకుంటుంది. గెలిచిన తర్వాత కూడా పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే.. పంజాబ్ కింగ్స్‌కు ప్లే ఆఫ్స్ చేరేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఆ జట్టు లక్నోతో ఆడాల్సి ఉంది. ఇక రాజస్తాన్ రాయల్స్ ముంబైతో.. కేకేఆర్ ముంబై, ఢిల్లీ జట్లతో.. చెన్నై సూపర్ కింగ్స్ గుజరాత్ టైటాన్స్‌లతో ఆడాల్సి ఉంది. పంజాబ్ గెలిస్తే..చెన్నై, ఢిల్లీ జట్లు ఎలిమినేట్ అవుతాయి.



## కోహ్లీని చూసి నేర్చుకోండి..

### ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో క్రికెటర్లు సోషల్ మీడియా యాక్టివిటీస్ కంటే కూడా ఆన్-ఫీల్డ్ పర్ఫార్మెన్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. ఆటగాళ్లు రీల్స్ చేయడం, బిహైండ్ ది సీన్స్ కంటెంట్ తయారు చేయడంలో సమయాన్ని వృథా చేయకుండా క్రికెట్ పైనే పూర్తిగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఆధునిక క్రీడల్లో సోషల్ మీడియా అనేది ఒక ముఖ్యమైన భాగంగా మారినప్పటికీ, ఐపీఎల్ లాంటి పెద్ద టోర్నమెంట్లలో అది ఆటగాళ్లకు ఒక డిస్ట్రాక్షన్‌గా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని ధుమాల్ నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన ఆటగాళ్ల ప్రవర్తనపై కొన్ని కీలక మార్గదర్శకాలను పంచుకున్నారు. తాజాగా ఒక వార్తా సంస్థతో మాట్లాడిన ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఈ సందర్భంగా ఒక పర్ఫెక్ట్ ఉదాహరణగా పేర్కొన్నారు. విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నప్పటికీ, ఆయన మైదానంలో ఉన్నప్పుడు కేవలం ఆటపైనే వంద శాతం ఫోకస్ పెడతారని గుర్తు చేశారు. కోహ్లీ తన అద్భుతమైన ప్రదర్శనల ద్వారానే ఎప్పుడూ రిజల్ట్స్ సాధించాడని, సోషల్ మీడియా రీల్స్ ద్వారా కాదని ఆయన స్పష్టం చేశారు. క్రికెటర్లు రీల్స్ లాంటి వర్చువల్ విషయాల కంటే రియాలిటీ పైనే ఫోకస్ పెట్టాలని హితవు పలికారు. టోర్నమెంట్ జరుగుతున్నంత కాలం ఆటగాళ్లు ఇలాంటి రీల్స్ చేయడానికి దూరంగా ఉండటమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్ లో క్రికెటర్ల సోషల్ మీడియా యాక్టివిటీస్ పై తీవ్రమైన చర్చ జరుగుతున్న నేపథ్యంలో చైర్మన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల పంజాబ్ కింగ్స్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తోటి ఆటగాళ్లతో చేసిన బిహైండ్ ది సీన్స్ వ్లాగింగ్ కంటెంట్ పై బీసీసీఐ ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో అర్ష్‌దీప్ తీసిన ఒక ట్రావెల్ వ్లాగ్ లో సహచర ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ వేపింగ్ చేస్తూ కనిపించడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. తీవ్ర వివాదానికి దారితీసిన ఆ క్లిప్‌ను ఆ తర్వాత ఒరిజినల్ వీడియో నుండి ఎడిట్ చేసి తొలగించారు. మరో ఘటనలో స్నాప్‌చాట్ లో పోస్ట్ చేసిన ఒక వీడియోలో తిలక్ వర్మను ఉద్దేశించి అర్ష్‌దీప్ చేసిన కొన్ని కామెంట్లు కూడా నెటిజన్ల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. వరుస సోషల్ మీడియా వివాదాలు ఐపీఎల్ సీజన్ లో ఆటగాళ్ల ఆన్‌లైన్ ప్రవర్తనపై మళ్లీ అందరి దృష్టి పడేలా చేశాయి. ఇలాంటి సంఘటనలను అరికట్టడానికి ఈ నెల ప్రారంభంలోనే బీసీసీఐ అన్ని 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కొత్త ఆపరేషనల్, సెక్యూరిటీ గైడ్‌లైన్స్‌ను పంపించింది. ఈ అడ్వైజరీలో ఆటగాళ్ల సోషల్ మీడియా ప్రవర్తన, యాంటీ కరప్షన్ ప్రోటోకాల్స్, హోటళ్లు అలాగే విమాన ప్రయాణాల్లో స్మోకింగ్ మరియు వేపింగ్ లపై ఉన్న నిషేధాల గురించి స్పష్టంగా పేర్కొన్నారు. టోర్నమెంట్ సమయంలో ఆటగాళ్ల క్రమశిక్షణను కాపాడటానికి ఫ్రాంచైజీలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బోర్డు సూచించింది. ఇకనైనా ప్లేయర్స్ సోషల్ మీడియాను పక్కన పెట్టి కేవలం క్రికెట్ పైనే దృష్టి పెడతారని యాజమాన్యం భావిస్తోంది.

## బంగ్లాదేశ్ చేతిలో పాకిస్తాన్ చిత్తు

పాకిస్తాన్ కు వరుస పరాజయాల బెడద తప్పట్లేదు. బంగ్లాదేశ్ చేతిలో మరోసారి చిత్తు చిత్తుగా ఓడింది. సిల్హెట్ స్టేడియంలో బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టెస్టులో 78 పరుగుల తేడాతో పరాజయాన్ని చవి చూసింది. రెండు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్‌ను 0-2 తేడాతో ఓడిపోయింది. బంగ్లాదేశ్ చేతిలో వైట్ వాష్ కు గురైంది. ఈ మ్యాచ్‌లో 437 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక పాకిస్తాన్ 358 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది.. ఆతిథ్య జట్టుకు ఘన విజయాన్ని అందించింది.తొలి ఇన్నింగ్ లో బంగ్లాదేశ్ 278 పరుగులకు ఆలౌట్ అయింది. లిట్టన్ దాస్ సెంచరీతో కదం తొక్కాడు. 126 పరుగులు చేశాడు. పాకిస్తాన్ బౌలర్లల్లో ఖుర్రం షెహజాద్- 4, మహ్మద్ అబ్బాస్- 3 వికెట్లతో చెలరేగారు. బౌలర్లు రాణించినా బ్యాటర్లు చేతులెత్తేశారు. తొలి ఇన్నింగ్ లో 232 పరుగులకే చాప చుట్టేసింది పాకిస్తాన్. బాబర్ ఆజమ్ చేసిన 68 పరుగులే టాప్ స్కోర్. లోయర్ ఆర్డర్ బ్యాటర్ సాజిద్ ఖాన్ 38 పరుగులతో ఆదుకోకపోతే మరింత అధ్వాన్నంగా మారేదా జట్టు పరిస్థితి.రెండో ఇన్నింగ్ లో కూడా తన దూకుడు కొనసాగించింది బంగ్లాదేశ్. ఈ ఇన్నింగ్ లో కూడా సెంచరీ నమోదైంది. ముష్ఫికుర్ రహీం 137 పరుగులు బాదాడు. అతనికి తోడుగా ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్- 52, లిట్టన్ దాస్ 69 పరుగులు చేయడంతో బంగ్లాదేశ్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. 390 వద్ద నిలిచింది. మొత్తంగా 437 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ ఇన్నింగ్ పడుతూ లేస్తూ సాగింది. జట్టు స్కోర్ 41 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఓపెనర్లిద్దరూ అవుట్ అయ్యారు. అజాన్ అవైస్- 21, అబ్దుల్లా ఫజల్- 6 పరుగులకు పెవిలియన్ చేరారు.ఆ తర్వాత కేప్టెన్ షాన్ మసూద్- 71, బాబర్ ఆజమ్- 47 పరుగులతో మూడో వికెట్



కు భారీ భాగస్వామ్యాన్ని అందించారు. వీరిద్దరూ అవుట్ అయ్యాక కూడా అదే పోరు కొనసాగింది. లోయర్ మిడిల్ ఆర్డర్ లో సల్మాన్ ఆఘా- 71, వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్- 94 పరుగులతో గెలిపించే ప్రయత్నం చేశారు గానీ మిగిలిన బ్యాటర్ల నుంచి వారికి ఎటువంటి సహకారం అందలేదు. సవూద్ షకీల్- 6, సాజిద్ ఖాన్- 28 పరుగులు చేయగా.. హసన్ అలీ, ఖుర్రం షెహజాద్ డకౌట్ అయ్యారు. దీంతో 358 పరుగుల వద్ద పాకిస్తాన్ ఇన్నింగ్ చతికిలపడింది. బంగ్లాదేశ్ బౌలర్ తైజుల్ ఇస్లాం.. పాకిస్తాన్ బ్యాటింగ్ ఆర్డర్ నడ్డి విరిచాడు. ఆరు వికెట్లు పడగొట్టి ఆ జట్టు పతనాన్ని శాసించాడు. నహీద్ రానా- 2 వికెట్లు తీసుకోగా.. షోరిఫుల్ ఇస్లాం, మెహదీ హసన్ మిరాజ్ ఒక్కో వికెట్ నేల కూల్చారు.



## వైభవ్ పలు రికార్డులు నమోదు

రాజస్థాన్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలన ఇన్నింగ్స్?తో ట్రెండింగ్?లోకి వచ్చాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లో 38 బంతుల్లోనే 93 పరుగులు బాది విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ క్రమంలోనే వైభవ్ పలు రికార్డులు నమోదు చేశాడు.అయితే ఐపీఎల్?లో తొలి సీజన్ నుంచి ఆడుతున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సైతం ఏ ఎడిషన్?లోనూ ఈ ఫీట్ సాధ్యం కాలేదు. ఈ స్టార్ క్రికెటర్లు తమతమ కెరీర్?లో ఐపీఎల్?లో సింగిల్ ఎడిషన్?లో 50 సిక్స్?లు బాదలేదు. కానీ, పట్టుమని పాతిక మ్యాచ్?లు కూడా ఆడని వైభవ్ తన కెరీర్?లో రెండో సీజన్?లోనే ఈ అరుదైన ఫీట్ సాధించాడు. ప్రస్తుత ఎడిషన్?లో వైభవ్ తాజా మ్యాచ్?తో 500 పరుగుల మార్క్ దాటేశాడు. ఇప్పటిదాకా 13 మ్యాచ్?ల్లో 579 పరుగులు చేసిన అతడు టాప్?లో కొనసాగుతున్నాడు. దీంతో ప్రపంచంలోని ఏ టీ20 లీగ్?లో అయినా 500ం పరుగుల మార్క్ టచ్ చేసిన అతిచిన్న వయసున్న క్రికెటర్?గా రికార్డ్ కొట్టాడు. ఇది ఐపీఎలే కాదు, వరల్డ్ రికార్డ్ కూడా. ప్రస్తుతం అతడి వయసు 15ఏళ్లు. ఈ సీజన్?లో వైభవ్ క్రీజులోవచ్చుడంటే చాలు ఫోర్లు, సిక్సలతో తొలి ఓవర్ నుంచే బాదడం షురూ చేస్తున్నాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్ట్రైక్ రేట్?తో 500ం పరుగులు చేసిన రికార్డు కొట్టాడు. ప్రస్తుతం అతడి స్ట్రైక్ రేట్ 233గా ఉంది. ఇదివరకు ఈ రికార్డు కోల్?కతా నైట్?రైడర్స్ ఆండ్రీ రస్సెల్ 205 (2019 లో) స్ట్రైక్ రేట్? పేరిట ఉండేది. ఈ లిస్ట్?లో వరుసగా అభిషేక్ శర్మ 202, నికోలస్ పూరణ్ 196 (2025లో), ట్రావిస్ హెడ్ (2024లో) 192 స్ట్రైక్ రేట్?తో ఉన్నారు 13 మ్యాచ్?ల్లో వైభవ్ 579 పరుగులు చేశాడు. ఇందులో 50 ఫోర్లు, 53 సిక్స్?లు ఉండడం విశేషం. అంటే బౌండరీలతోనే వైభవ్? 518 రన్స్ సాధించడన్నమాట! ఈ సీజన్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా వైభవ్ టాప్?లో కొనసాగుతున్నాడు. ఆరెంజ్ క్యాప్ ప్రస్తుతం అతడి దగ్గరే ఉంది.అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేయకముందే ఐపీఎల్?లో అత్యధిక పరుగులు బాదిన మూడో అన్?క్యాప్డ్? బ్యాటర్?గా వైభవ్ కొనసాగుతున్నాడు. ఈ ఇన్నింగ్స్?తో రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ (573 రన్స్, 2024లో)?ను అధిగమించాడు. కాగా ఈ లిస్ట్?లో రాజస్థాన్ యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ టాప్?లో ఉన్నాడు. అతడు 2023లో రాజస్థాన్ తరఫున 625 పరుగులు చేశాడు. జైస్వాల్ తర్వాత రెండో స్థానంలో షాన్ మార్ష్ ఉన్నాడు. మార్ష్ 2018లో పంజాబ్ కింగ్స్ తరఫున 616 పరుగులు సాధించాడు. అయితే రాజస్థాన్ ఇంకో మ్యాచ్ ఆడాల్సి ఉంది. అలాగే ప్లేఆఫ్స్?కు క్వాలిఫై అయితే అక్కడా ఇంకో రెండు, మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఈ జైస్వాల్ రికార్డు ఈ సీజన్?లోనే బ్రేక్ అయినా ఆశ్చర్యం లేదు!



## విశ్వేజ

# రాత్రిపూట పండ్లు తింటున్నారా?



కొంతమంది రాత్రి భోజనం తర్వాత తప్పని సరిగా తీపి పదార్థాలు తింటుంటారు. మరి కొందరు ఆరోగ్యానికి హాని చేసే ఐస్ క్రీమ్, స్వీట్లు పక్కన పెట్టి పోషకాలతో నిండిన పండ్లను ఎంచుకుంటారు. పండ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ, వాటిని సరైన సమయంలో తినాలి. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల మన శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. జీర్ణక్రియలో జాప్యం: సాధారణంగా పండ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. ఇవి కడుపులోకి వెళ్లిన 20 నుంచి 40 నిమిషాల్లోనే జీర్ణం కావాల్సి ఉంటుంది. కానీ, భారీ భోజనం చేసిన వెంటనే పండ్లను తింటే సమస్యలు మొదలవుతాయి. అప్పటికే మన శరీరం భోజనంలోని కొవ్వులు, కార్బోహైడ్రేట్లను అరిగించే పనిలో ఉండటం వల్ల, పండ్లు జీర్ణాశయంలో ఎకువ సేపు ఉండిపోవాల్సి వస్తుంది. ఈ జాప్యం వల్ల పండ్లలోని చకెరలు, ఫైబర్ కడుపులో పులిసిపోయే అవకాశం ఉంటుంది. కనిపించే లక్షణాలు: భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల.. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు, అధికంగా తేన్పులు రావడం, పొట్ట బిగుతుగా అనిపించడం, కడుపులో తిమ్మిర్లు లేదా అసౌకర్యంగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. జీర్ణవ్యవస్థ రాత్రిపూట అధిక పనిభారానికి గురికావడం వల్ల నిద్రకు అంతరాయం ఏర్పడుతుంది. అయితే అన్ని రకాల పండ్లు ఇబ్బంది కలిగించవు. కానీ కొన్ని పండ్ల విషయంలో జాగ్రత్త వహించాలి. ఆపిల్స్, మామిడి పండ్లు, పుచ్చకాయల్లో ఫ్రక్టోజ్ అనే సహజ చకెర అధికంగా ఉంటుంది. శరీరం ఈ ఫ్రక్టోజ్‌ను సరిగ్గా గ్రహించలేకపోతే అది పేగుల్లో ఎకువ సేపు ఉండిపోయి పులిసిపోయేలా చేస్తుంది. తీవ్రమైన గ్యాస్, ఉబ్బరం కలుగుతాయి. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ లేదా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు రాత్రిపూట పండ్లకు దూరంగా ఉండటం మంచిది. జీర్ణక్రియ సజావుగా సాగాలంటే భోజనంతో కలిపి కాకుండా, విడిగా పండ్లను తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం భోజనానికి ముందు లేదా సాయంత్రం వేళల్లో స్నాక్స్‌గా పండ్లు తీసుకోవడం మంచిది. ప్రతి ఒకరి జీర్ణశక్తి వేర్వేరుగా ఉంటుంది కాబట్టి, మీ శరీర ధర్మాన్ని బట్టి పండ్లు తినే సమయాన్ని నిర్ణయించుకోవాలి.



# ముప్పై ఏళ్లకే ముప్పు!


ఒకప్పుడు అరవై దాటితేనే దాడిచేసే గుండెపోటు.. ఇప్పుడు ముప్పై ఏళ్లకే ముప్పుగా పరిణమిస్తున్నది. ఉరుకులు పరుగుల నేటి జీవితంలో.. యువతలోనూ ఒత్తిడి విపరీతంగా పెరుగుతున్నది. ఇది.. దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నది. వెంటనే ప్రభావం చూపకుండా.. చాపకింద నీరులా ప్రమాదాన్ని పెంచుతున్నది. ఎలాంటి హెచ్చరికలు లేకుండానే.. నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నది.

జీవనశైలిలో చిన్నచిన్న మార్పులు చేసుకుంటే.. 'గుండె'కు అండ దొరుకుతుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరి జీవితంలోనూ 'ఒత్తిడి' మామూలు విషయంగా మారిపోయింది. నిద్రలేమి, వేళాపాళ లేని భోజనం, డిజిటల్ స్క్రీన్లకు గంటల తరబడి అతుక్కుపోవడం, పని ఒత్తిడి.. ఇవన్నీ యువత గుండెకు హాని కలిగిస్తున్నాయి. నైట్ డ్యూటీలు కూడా.. అగ్గికి ఆజ్యం పోస్తున్నాయి. రాత్రంతా మేల్కొని ఉండటంతోపాటు నిద్ర రాకుండా ఉండేందుకు టీ-కాఫీలను ఎక్కువగా ఆశ్రయించాల్సి వస్తున్నది. ఇక ధూమపానం, మద్యంతోపాటు ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు కూడా తోడై.. గుండెకు చేటు చేస్తున్నాయి. ఫలితంగా.. శరీరంలో కార్టిసాల్, అడ్రినలిన్ లాంటి హార్మోన్లు దారి తప్పుతున్నాయి. అన్నీ కలిసి హృదయ స్పందనల రేటును పెంచుతున్నాయి. ఇక రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి.. హృదయానికి హానికరంగా పరిణమిస్తున్నాయి... లక్షణాలు అంతంతే!

ఒత్తిడి లక్షణాలు అంత త్వరగా బయటపడవు. ముఖ్యంగా.. 30 %-% 40 ఏళ్లలోపు చాలామంది ఆరోగ్యంగా ఉన్నట్టే కనిపిస్తారు. ఇలాంటివారిలో హెచ్చరిక లక్షణాలు కూడా తక్కువగానే ఉంటాయి. అసౌకర్యంగా ఉండటం, అజీర్ణం, అసాధారణ అలసట వంటివి కనిపిస్తాయి. కానీ, వీటిని చాలామంది అంతగా పట్టించుకోరు. చిన్నచిన్న ఇబ్బందులుగానే భావిస్తారు. కానీ, గుండెపోటు రావడానికి ముందు.. కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, వికారం-వాంతులతోపాటు అధికంగా చెమటలు పడతాయి. కొందరిలో తల తిరగడం, తీవ్రమైన అలసట కనిపిస్తుంది. వీటిని నిర్లక్ష్యం చేస్తే.. మరింత ప్రమాదకరంగా మారుతుంది.

జాగ్రత్తలు తప్పనిసరి.. సమతుల ఆహారం తీసుకోవడం, రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం, సరైన వేళల్లో నిద్రపోవడం, డిజిటల్ స్క్రీన్ల నుంచి విరామాలు తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి భరోసా ఇవ్వొచ్చు. యోగా, ధ్యానంతో శరీరంతోపాటు మనసూ రీసెట్ అవుతుంది. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి. ఈసీజీ, కొలెస్ట్రాల్ టెస్ట్, బీపీ పరీక్షలు, ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. దీనివల్ల సమస్యను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. కరోనరీ క్యాల్షియం స్కోరింగ్, హై సెన్సిటివిటీ ట్రోపోనిన్ లాంటి పరీక్షలు గుండె సమస్యలను ప్రారంభంలోనే గుర్తించగలవు. ఇక స్మార్ట్‌వాచ్‌లూ హృదయ స్పందన రేటును ఎప్పటికప్పుడు చెబుతుంటాయి.

# ఏఐతో మెదడుకు చేటు!



కృత్రిమ మేధ (ఏఐ)ను పరిమితికి మించి వాడితే.. మెదడుపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. దీర్ఘకాలంలో మనిషి ఆలోచనా శక్తి తగ్గిపోయే ప్రమాదం కూడా ఉన్నదట. అమెరికాలోని మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిర్వహించిన తాజా అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. సర్వేలో భాగంగా 54 మందిని ఎంపిక చేశారు. ఒక్కొక్కరితో మూడేసి వ్యాసాలను రాయించారు. మొదటిసారి వారినే సొంతంగా ఆలోచించి రాయమని చెప్పారు. రెండోసారి గూగుల్‌లో వెతికి.. ఆ తర్వాత, ఏఐ సాయంతోనూ వ్యాసాలను రాయించారు. ఈ సందర్భంగా వారి మెదడులో జరిగే ఎలక్ట్రానిక్ కార్యకలాపాలను పరిశీలించారు. ఆశ్చర్యంగా.. సొంతంగా ఆలోచించి వ్యాసాలు రాసినప్పుడు మెదడు ఎక్కువ ఉత్సాహంగా పనిచేసినట్టు కనుగొన్నారు. మెదడు పనితీరు కూడా మెరుగుపడ్డట్టు గుర్తించారు. ఇక గూగుల్‌లో వెతికినప్పుడు ఆ ఉత్సాహం తగ్గినట్టు కనిపిస్తే.. ఏఐ సాయంతో వ్యాసం రాసేటప్పుడు మెదడు ప్రభావం ఏమాత్రం లేనట్టు చెప్పుకొచ్చారు. దీర్ఘకాలంలో ఈ అలవాటు మెదడుకు చేటు చేస్తుందని అధ్యయనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. సరికొత్త సాంకేతికత ఎప్పుడు వచ్చినా, మనిషి సామర్థ్యాన్ని దెబ్బతీస్తూనే ఉన్నదని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'క్యాలిక్యులేటర్' అందుబాటులోకి వచ్చిన తర్వాత.. విద్యార్థులు చేతితో లెక్కలు చేయడం తగ్గిపోయిందని చెప్పుకొచ్చారు. దీర్ఘకాలంలో చిన్నచిన్న లెక్కలను కూడా సొంతంగా చేసుకోలేని పరిస్థితి వచ్చిందని వెల్లడించారు. ఏఐ కూడా ఈ విధంగానే మనుషుల మెదడుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. కాబట్టి, ఏఐని పరిమితంగానే వాడుకోవాలని వారు సూచిస్తున్నారు.

# మాన్‌సూన్.. మసాలా!

సుగంధ ద్రవ్యాలు.. ఆహార పదార్థాలకు అద్భుతమైన రుచిని అందిస్తాయి. ఘాటైన వాసనలతో వంటలను పరిమళ భరితంగా మార్చేస్తాయి. అంతేకాదు.. ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ ఇవి ముందుంటాయి. అయితే, మాన్‌సూన్ సీజన్‌లో.. మసాలా దినుసులు త్వరగా పాడవుతాయి. వర్షాకాలపు తేమతో.. సుగంధాన్ని కోల్పోయి పనికిరాకుండా పోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. ఈ చిట్కాలు ఎంతగానో ఉపయోగపడతాయి. వర్షాకాలంలో గాలిలో తేమ పెరుగుతుంది. దాంతో మసాలా పొడులు ముద్దగా అయిపోతాయి. ఇతర దినుసులు, సుగంధ ద్రవ్యాలపై బూజు, ఫంగస్ లాంటివి పెరుగుతాయి. అందుకే.. నిల్వ చేయడానికి ముందే సుగంధ ద్రవ్యాలను కొద్దిగా వేయించాలి. దీనివల్ల వాటిల్లో తేమ తగ్గిపోతుంది. నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాదు, ఈ సింపుల్ డ్రై రోస్టింగ్‌తో అవి మరింత రుచికరంగా మారుతాయి. తేమ వల్ల ఇనుప డబ్బాలు తుప్పు పడుతుంటాయి. వాటిలో నిల్వచేసిన మసాలాల్లోనూ ఈ తుప్పు కలిసిపోయి.. అనారోగ్యాన్ని కలిగిస్తాయి. కాబట్టి, సుగంధ ద్రవ్యాలను గాజు పాత్రలలో నిల్వ చేయండి. గాలి చొరబడని ఎయిర్‌టైట్ కంటైనర్లను వాడండి. కిచెన్‌లో తేమ ఎక్కువగా ఉండే సింక్, వాష్ ఏరియాలకు మసాలా డబ్బాలను దూరంగా ఉంచండి. అలాగే, ఆ డబ్బాలపై సూర్యకాంతి నేరుగా పడకుండా చూసుకోండి. మసాలా దినుసులను వాడటానికి ముందు.. చేతులను శుభ్రంగా కడుక్కొని, పొడి వస్త్రంతో బాగా తుడుచుకోవాలి. లేకుంటే.. సూక్ష్మక్రిములు, బ్యాక్టీరియాతో అవి కలుషితమైపోతాయి. చాలామంది అన్ని దినుసులను ఒక్క డబ్బాలోనే నిల్వచేస్తారు. దీనివల్ల వాటి సహజసిద్ధమైన రుచి మారుతుంది. బదులుగా.. ఒక్కో దినుసును ఒక్కో డబ్బాలో నిల్వచేయండి.





## మార్కెట్

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

### 270 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. యూఎస్ సుంకాల ఉద్రిక్తతలు సెంటిమెంట్‌పై ప్రభావం చూపడంతో మార్కెట్లు నిదానంగా కదలాడాయి. భారత్-యూఎస్ వాణిజ్య చర్చలు నిలిచిన నేపథ్యంలో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు ఉదయం నష్టాల్లో మొదలైనా.. చివరి సెషన్‌లో కోలుకోవడంతో లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,387.03 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,320.95 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 83,812.31 పాయింట్లకు పెరిగింది. చివరకు 270.01 పాయింట్ల లాభంతో 83,712.51 వద్ద స్థిరపడింది. మరో వైపు నిఫ్టీ సైతం 61.20 పెరిగి 25,522.50 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,889 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 1,990 షేర్లు నష్టాల్లో ముగిశాయి. విస్తృత మార్కెట్లు స్వల్పంగా నష్టపోయాయి. ప్రైవేట్ బ్యాంకింగ్ స్టాక్‌ల లాభాలతో బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ దాదాపు 60 బేసిస్ పాయింట్లు లాభపడింది. ఐటీ, రియాలిటీ, మీడియా సూచీలు లాభాలను నమోదు చేశాయి. మరోవైపు, ఫార్మా, పబ్లిక్ బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ స్టాక్‌లు పడిపోయాయి.



# మొబైల్ చార్జీలకు రెక్కలు?

న్యూఢిల్లీ : మొబైల్ ఫోన్ వినియోగదారులకు మరోసారి చార్జీల మోత మోగనున్నది. ఎకనామిక్ టైమ్స్ (ఈటీ) టెలికం నివేదిక ప్రకారం.. దేశీయ టెలికం కంపెనీలైన భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాలు ఈ ఏడాది ఆఖరుకల్లా ప్లాన్ల ధరల్ని 10 నుంచి 12 శాతం పెంచాలని యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇదే జరిగితే కస్టమర్లపై చార్జీల భారం ఆయా ప్లాన్లు, వాటి కాలపరిమితి, రోజువారీ డాటానుబట్టి గరిష్ఠంగా రూ.500 వరకు పడటం ఖాయం. నాడు 23% వరకు.. ఏడాది క్రితం జూలైలోనే భారతీయ టెలికం సంస్థలు తమ మొబైల్ ఫోన్ ప్లాన్ల ధరల్ని 11 నుంచి 23 శాతం వరకు పెంచాయి. దీంతో ప్లాన్ వ్యవధి, దాని డాటా, ఇతరత్రా ఆఫర్లనుబట్టి గరిష్ఠంగా రూ.900 వరకు ధరలు పెరగడం గమనార్హం. నిజానికి పాపులర్ ప్లాన్ల ధరలు ఇప్పటికే రూ.200కుపైగా పెరగడంతో మొబైల్ ఫోన్ యూజర్లు



ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. ఈ క్రమంలో మళ్లీ భారీ ఎత్తునే చార్జీల పెంపునకు వీలుందన్న వార్తలు.. కస్టమర్లకు గుబులు పుట్టిస్తున్నాయి. సహజంగా మార్కెట్‌లో 3 నెలల ప్లాన్లు ఎక్కువగా అమ్ముడుపోతాయి. దీంతో డిసెంబర్‌కల్లా వాటి ధరలు ఇంకో రూ.70-85 మేర పెరిగే వీలున్నది.

పెరిగిన యాక్టివ్ సబ్‌స్క్రైబర్లు..ఈ ఏడాది మే నెలలో టెలికం సంస్థల యాక్టివ్ సబ్‌స్క్రైబర్లు భారీగా పెరిగారు. ఈ నేపథ్యంలోనే రిచార్జ్ ధరల్ని టెల్కోలు పెంచాలని భావిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ధరలు పెంచితే మరో టెలికం నెట్‌వర్క్‌లోకి తమ వినియోగదారులు వెళ్లకుండా టెలికం సంస్థలు ఓ నిర్దిష్ట విధానంపైనా దృష్టి పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ఆయా ప్లాన్లపై ఆకర్షణీయ ఆఫర్లు వచ్చే వీలుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి కస్టమర్లు ఒక సంస్థ నుంచి మరో సంస్థకు వెళ్లిపోతుంటే కంపెనీలు చార్జీల పెంపునకు వెనుకాడుతాయి. అలాకాకుండా ఒకే సంస్థలో కొనసాగుతున్నైట్టైతే ధరల మోతకు సాహసిస్తాయి. ఇప్పుడిదే వాతావరణం పరిశ్రమలో కనిపిస్తున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ప్రస్తుతం దేశంలో 100 కోట్లకుపైగానే టెలికం వినియోగదారులున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

# ఒక్కరోజే 54 పైసలు డౌన్

### డాలర్‌ముందు రూపాయి విలవిల

ముంబై : అగ్రరాజ్యం అమెరికా డాలర్ దెబ్బకు రూపాయి మారకానికి భారీ చిల్లులుపడ్డాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ సోమవారం ఒకేరోజు 54 పైసలు పడిపోయి 85.94కి జారుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, డాలర్ బలోపేతం కావడంతో ఇతర కరెన్సీలు తీవ్రంగా నష్టపోయాయి. ప్రతీకార సుంకాల విధింపుపై అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతో దేశీయ కరెన్సీపై తీవ్ర ప్రభావం చూపిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 85.53 వద్ద ప్రారంభమైన డాలర్-రుపీ ఎక్స్ఛేంజ్ రేటు 85.51-86.03 స్థాయిలో కదలాడింది. చివరకు గత ముగింపుతో పోలిస్తే 54 పైసలు కోల్పోయి 85.94 వద్ద స్థిరపడింది. గతవారంలో రూపాయి విలువ 20 పైసలకు పైగా పెరిగిన విషయం తెలిసిందే. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర స్వల్పంగా పెరిగి 68.48 డాలర్లకు చేరుకున్నది.



# ఆంధ్రప్రదేశ్

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగం

### ఆందోళన వ్యక్తం చేసిన డిప్యూటి స్పీకర్

భీమవరం,మే20 : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు. పాస్టర్ అభినయ్ దర్శన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు. 'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. గుడి నిర్మాణం పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని, చెత్త రాజకీయాలు చేయడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఇవాళ కాకపోతే రేపు పాస్టర్ ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అవుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో తామే గెలుస్తామని.. నిజాలు బయటకు రావడం ఖాయమని రఘురామకృష్ణరాజు ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజలకు చేరువ కోసమే హైవే స్టేషన్లు

### ట్రాఫిక్ నియంత్రణలకు అధునాతన పద్ధతులు

### డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్య

విశాఖపట్నం : ప్రజలకు చేరువగా ఉండేందుకు హైవే పక్కన పోలీసుస్టేషన్‌లను ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ నియంత్రణకు అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగిస్తామని పేర్కొన్నారు. మంగళవారం కంచరపాలెం ట్రాఫిక్, ఎయిర్ పోర్ట్ ట్రాఫిక్, ఎయిర్ పోర్ట్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ ట్రాఫిక్ వింగ్ కోసం ప్రత్యేక ఐపీఎస్ అధికారిని నియమిస్తామని డీజీపీ తెలిపారు. రానున్న రోజుల్లో ఈ స్టేషన్‌లోనే సైబర్ క్రైమ్ స్టేషన్‌ను ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. కోస్టల్ సెక్యూరిటీ హెడ్‌క్వార్టర్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కోస్టల్ సెక్యూరిటీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కోస్టల్ ప్రాంతంలో 21 పోలీసుస్టేషన్లు ఉన్నాయని వెల్లడించారు. ప్రజా భద్రత, మహిళల రక్షణెళి తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కొవాలని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా సూచించారు.

## పర్యాక రంగానికి ప్రోత్సాహం

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి,మే20 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని ప్రధాని కోరారని పేర్కొన్నారు. బుధవారం ఏపీ సచివాలయంలో మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయటదేశాలకు వేళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చయిపోతుందని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు. ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. మహరాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామన్నారని తెలిపారు. టూర్ ఆపరేటర్‌లు సర్క్యూట్‌లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు. బేసిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎస్ఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. త్రీ డేస్ ఇన్ తిరుపతి వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. ఈ క్యాంపెయిన్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సర్వీసులు వినియోగించుకుంటామని అన్నారు. ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీకి అన్నిరకాల కనెక్టివిటీలు ఉన్నాయని ప్రస్తావించారు. భద్రతా ప్రమాణాలను టూరిజంలో పెంచడానికి టాప్ ప్రయార్టీ ఇచ్చామని తెలిపారు. సర్వీసెస్ ఫెసిలిటీస్ ఇచ్చే వారి విషయంలో ఆధునికీకరిస్తున్నామని అన్నారు. రెండేళ్లతో పోలిస్తే పరిస్థితులు చాలావరకూ మెరుగయ్యాయని తెలిపారు. అన్ని స్టేక్ హోల్డర్‌లతో కలిసి స్పెషల్ ప్యాకెజీలు ఎంతో ఉపయోగ పడతాయని వివరించారు. పర్యటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా టూరిజం 17.75 శాతం వృద్ధి చెందిందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

# బాలికలకు భరోసా అందరి బాధ్యత




సమాజం పురోగతికి నిజమైన కొలమానం మహిళలకు, ముఖ్యంగా బాలికలకు లభించే భద్రత, గౌరవం, న్యాయంలోనే ఉంటుంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన మన రాష్ట్రానికి చెందిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావటం ఒక చేదు నిజాన్ని బట్టబయలు చేసింది. చట్టాలు ఎన్నో ఉన్నా, సెక్షన్లు ఎన్నెన్ని ఉన్నా, పోరాటాలు ఎన్ని జరిగినా..అధికార బలం, అంగబలం, ఆర్థిక బలం ఉన్నవారి ఎదుట బాధితులు ఇంకా న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి పూర్తిగా మారలేదని ఈ ఘటన స్పష్టం చేసింది. చట్టం లక్ష్యం ఏమిటి? వాస్తవం ఏమిటి? పోక్సో చట్టం ఒక స్పష్టమైన లక్ష్యంతో రూపొందింది. 18 ఏండ్లలోపు బాలికలను లైంగిక నేరాల నుంచి రక్షించటం, నేరస్థులపై కఠిన శిక్షలు విధించటం, మైనర్లకు అనుకూలమైన విచారణ వాతావరణాన్ని కల్పించటం, వారి గోప్యతను కాపాడటం, త్వరితగతిన న్యాయం అందించటం. తాజాగా పోక్సో కేసు వెలుగుచూసిన తర్వాత ప్రజల మనసులో మెదిలే ప్రశ్న ఒక్కటే..చట్టాలు పుస్తకాల్లో ఉన్నంత బలంగా క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా? మైనర్ బాలికపైనే విచారణ ఎందుకు? ఒక బాలిక ధైర్యంగా తనకు జరిగిన అన్యాయాన్ని బయటపెట్టినప్పుడు, సమాజం ఆమెకు అండగా నిలబడాలి. కానీ మనం చూస్తున్నది దానికి పూర్తి విరుద్ధం. ఆమె వయస్సును ప్రశ్నించటం, కుటుంబాన్ని అవమానించటం, వ్యక్తిత్వ హననానికి దిగజారటం వంటి చర్యలు అమానుషం. అంతకంటే బాధాకరమైన విషయం ఏమిటంటే, కొంతమంది రాజకీయ నేతల అనుచరులు, డబ్బులు తీసుకుని పనిచేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఆ బాలిక, ఆమె కుటుంబం గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తూ, ఆరోపణల తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేయటం. ఆమె విశ్వసనీయతను దెబ్బతీయడానికి ప్రత్యామ్నాయ కథనాలు సృష్టించటం సమాజం సిగ్గుపడాల్సిన విషయం. పోక్సో చట్టం మైనర్ల గౌరవాన్ని కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నది. అలాంటప్పుడు అదే గౌరవాన్ని బహిరంగంగా దెబ్బతీయటం మరింత ఆందోళనకరం. ఈ కేసులో ఆరోపణల తీవ్రత ఉన్నప్పటికీ, ఎఫ్ఐఆర్ ఆలస్యంగా నమోదు కావటం, నిందితుడిని వెంటనే అరెస్టు చేయకపోవటం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఇదే స్థానంలో ఒక సాధారణ వ్యక్తి ఉంటే ఇదే విధానం ఉండేదా? అనే ప్రశ్న అనివార్యంగా తలెత్తుతున్నది. ఈ సంఘటన బయటపెట్టిన చేదునిజాలు కొన్ని సందర్భాల్లో ప్రధాన మీడియా పూర్తిగా మౌనం వహించగలదు. రాజకీయ పలుకుబడి, అధికారం దర్యాప్తులను ప్రభావితం చేసే ప్రమాదం ఉన్నది. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటే, అది ప్రజాస్వామ్యానికే ముప్పు. న్యాయం కోరుతున్న ఒక బాలికపై వేసిన నిందలు, రకరకాల వేధింపులు మన సామాజిక బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. వ్యవస్థలు మౌనం వహించిన ఈ చీకటిలో ఆశ చూపింది ఒక్కటే..ప్రజల గొంతు. సామాజిక మాధ్యమాల వేదికగా సామాన్య పౌరులు చేసిన నిరంతర పోరాటం, ప్రశ్నించటం, ఒత్తిడి తేవటం వల్లే ఈ కేసు ముందుకు సాగింది. ఈ విషయాన్ని ప్రజా చర్చలో సజీవంగా ఉంచింది ప్రజలే. ఈ ఒత్తిడి లేకపోతే కేసు ఇంత దూరం వచ్చేదా? అరెస్టులు జరిగేవా? అనే ప్రశ్నలు ప్రజల్లో సహజంగానే తలెత్తుతున్నాయి. ఇది రాజకీయ అధికార దుర్వినియోగంపై ప్రజల ఐక్యత సాధించిన విజయం. న్యాయంపై నమ్మకం నిలవాలంటే నిందితుడి అరెస్టు కేవలం ఆరంభం మాత్రమే; అంతిమ న్యాయం కాదు. కేసు ఇంకా కొనసాగుతున్నది. పలుకుబడి ఉన్న రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పుడు, దర్యాప్తు పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి జోక్యం లేకుండా జరగాలి. ఈ నేపథ్యంలో సంబంధిత కేంద్ర మంత్రి నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలి. ఇది రాజకీయ డిమాండ్ కాదు; న్యాయ ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టటానికి అవసరమైన చర్య. ఆ వ్యక్తి అధికారంలో ఉన్నంతకాలం దర్యాప్తు పూర్తిగా స్వతంత్రంగా జరుగుతుందని ప్రజలకు నమ్మకం కల్పించటం కష్టం. ఒక బాలికకు న్యాయం జరిగేలా చూడటానికి, దర్యాప్తుపై ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి ప్రభావం ఉండకూడదు. పదవి కంటే న్యాయం గొప్పది. అధికారం కంటే చట్టం గొప్పది.ముగింపు: ఇది కేవలం ఒక బాలిక వ్యక్తిగత విషయం కాదు. ఇది మన కుమార్తెల భవిష్యత్తు, భద్రతకు సంబంధించిన ప్రశ్న. 'నువ్వు ఒంటరివి కావు, నీ వెనుక సమాజం ఉన్నది' అనే నమ్మకాన్ని ప్రతి బాలికకు కల్పించాల్సిన బాధ్యత మనందరిది. న్యాయం కోసం పక్షపాతాలకు అతీతంగా ఐక్యంగా నిలబడటం మనందరి సామాజిక బాధ్యత. బాలికకు దక్కాల్సిన గౌరవం, రక్షణ, న్యాయం..ఇవి రాజకీయ నినాదాలు కాదు; రాజ్యాంగం కల్పించిన హక్కులు.

## నేటి నుంచి కోస్తాంధ్రలో మండుటెండలు

### తీవ్రమైన వడగాలులు వీచే ప్రమాదం

### అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరిక

అమరావతి : కోస్తాంధ్ర జిల్లాల్లో పెరుగుతున్న తీవ్ర ఎండలు, వడగాలుల పరిస్థితులపై ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. మే 19 నుంచి 'ఫీల్స్ లైక్' ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 20 నుంచి 26 వరకు ఉత్తర, మధ్య కోస్తా జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణ, స్థానిక సంస్థలకు ప్రభుత్వం అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడు రోజుల పాటు హీట్ వేవ్ సన్నద్ధత చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించింది. ప్రజలకు హీట్ వేవ్ అలర్ట్‌లు, జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, వాట్సాప్, సోషల్ మీడియా, కేబుల్ నెట్‌వర్క్‌ల ద్వారా హెచ్చరికలు అందించాలని ఆదేశించింది. బస్టాండ్లు, మార్కెట్లు, ఆస్పత్రుల్లో తాగునీటి సదుపాయాలు కల్పించాలని.. అవసరమైతే చలివేంద్రాలు, తాత్కాలిక నీటి కియోస్క్‌లు ఏర్పాటు చేయాలని పేర్కొంది. నీటి కొరత ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే కమ్యూనిటీ హాళ్లు, వార్డు సచివాలయాల్లో కూలింగ్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, బస్ స్టాప్‌లు, మార్కెట్లు, జంక్షన్లలో నీడ సదుపాయాలు కల్పించాలని సూచించింది. వృద్ధులు, నిరాశ్రయులు, కార్మికుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొంది. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. మధ్యాహ్న వేళల్లో బయటి పనులు తగ్గించాలని, ఫీల్డ్ పనులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో నిర్వహించుకోవాలని సూచించింది. పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపింది. తాగునీటి నాణ్యత పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించింది. హీట్ వేవ్ ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్‌లు యాక్టివ్‌గా ఉంచాలని, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించింది. వార్డు స్థాయిలో నోడల్ అధికారులను నియమించాలనీ ఆదేశించింది. జంతువులు, పక్షుల కోసం నీటి పాత్రలు ఏర్పాటు చేయాలని, హీట్ వేవ్ పరిస్థితులను ప్రతిరోజూ సమీక్షించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించింది. అత్యవసర పరిస్థితులను వెంటనే జిల్లా యంత్రాంగానికి నివేదించాలని వారికి స్పష్టం చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేశ్ కుమార్ మెమో జారీ చేశారు.

## కనీసం 'సారీ' కూడా చెప్పాలనిపించట్లేదా?!

### (ఎన్‌టీఏకు నీట్ అభ్యర్థి భావోద్వేగ లేఖ)

డియర్ ఎన్‌టీఏ నాకు పద్దెనిమిదేండ్లు. ఈ ఏడాది నీట్ 2026 ఎగ్జామ్ రాశా. పన్నెండో తరగతి నుంచే ఈ పరీక్ష కోసం శ్రమిస్తున్నా. ఎగ్జామ్‌లో ఎలాగైనా ర్యాంక్ తెచ్చుకోవాలని ప్రిపరేషన్ టైమ్‌లో స్నేహితులతో కబుర్లు చెప్పడం మానేశా. సోషల్‌మీడియాను దూరంపెట్టా. పార్టీలకూ సెలవిచ్చా. పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలన్న ఒకే ఒక్క లక్ష్యంతో నా తోబుట్టువులతో కూడా మాట్లాడలేదు. ఇవన్నీ నేను ఎందుకు చేశానో తెలుసా? డాక్టర్‌ను కావాలన్న ఒకే ఒక్క కోరిక.. నాతో ఇవన్నీ చేయించింది. ఎప్పుడైతే పరీక్షా తేదీ దగ్గరపడుతుందో నాలో ఆందోళన అంతకంతకూ పెరుగసాగింది. ఇదే సమయంలో 'ఇది స్కూల్‌లో జరిగే పరీక్ష కాదు.. జాతీయస్థాయిలో జరిగే వడబోత పరీక్ష' అంటూ ఎగ్జామ్‌కు 10-12 రోజుల ముందు ఎన్‌టీఏ విడుదల చేసిన నోటీసు నన్ను మరింత భయపెట్టింది. అవును. ఎన్‌టీఏ చెప్పినట్టు నీట్ పరీక్ష స్కూల్‌లో జరిగే ఎగ్జామ్ మాత్రం కానేకాదు. ఎందుకు ఈ విషయం చెప్తున్నానో తెలుసా? స్కూల్‌లో జరిగే పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీక్ అవడం అనేది ఉండదు. కానీ, నీట్ పరీక్షకు లీకుల మకిలి పట్టింది. అయినప్పటికీ, 'మేము మిగతా పరీక్షా నిర్వహణలతో పోలిస్తే, పది అడుగులు ముందుంటాం' అంటూ మీరు (ఎన్‌టీఏ) ప్రకటిస్తున్నారు చూడు.. అది సిగ్గుచేటు. ఇక్కడ ఒక్కమాట నిజం. మీరు నిజంగా పది అడుగుల ముందు ఉన్నారు. కానీ, ఏ విషయంలోనో తెలుసా? ఎగ్జామ్ సెంటర్‌ల ముందు మమ్మల్ని తనిఖీల పేరిట ఒకటికి రెండుసార్లు చెక్ చేస్తారు చూడు.. ఆ విషయంలో మీరు ముందున్నారు. అయితే, పరీక్షా కేంద్రాల దగ్గర పెట్టే అంచెలంచెల సెక్యూరిటీని.. ఎగ్జామ్ నిర్వహించే విషయంలో ఎందుకు పెట్టరు?? నీట్ పరీక్ష రోజు మేం ఎన్ని బాధలు పడ్డామో తెలుసా? ఎలాంటి లేబుల్స్ లేని పారదర్శక వాటర్ బాటిల్‌ను కూడా మేము లోపలికి తీసుకెళ్లలేమని పరీక్షా కేంద్రానికి చేరుకోగానే నాకు ఒక విషయం అర్థమయ్యింది. అసలే ఎండాకాలం. గొంతెండిపోయే పరిస్థితి.అయినప్పటికీ, మా కలలను సాకారం చేసుకోవడానికి అన్నింటినీ భరించాం. ఇక, చెకింగ్ పేరిట అక్కడ జరిగిన ప్రహసనం నా కండ్ల ముందు ఇప్పటికీ కదలాడుతున్నది. చీటింగ్ చేస్తామేమోనన్న అనుమానంతో మా ఆడపిల్లల జుత్తును విప్పమన్నారు. మహిళా టీచర్లు తమ చేతులతో జుత్తును వేళ్లు పెట్టి మరీ చెక్ చేశారు. జేబులు ఉన్నాయన్న కారణంతో టీ-షర్టులు, ప్యాంట్ల పాకెట్లను ఎడాపెడా కత్తిరించారు. ఇదంతా నా కండ్ల ముందే జరిగింది. ఇదంతా చూస్తే, స్టూడెంట్స్ అయిన మేమే పేపర్‌ను లీక్ చేస్తామేమోనని డౌట్ మీకు ఉన్నట్టుంది. అయినప్పటికీ, ఇదంతా భరించాం. ఈ తనిఖీలన్నింటినీ చూసి ఈ సారైనా పేపర్ లీక్ కాదేమో అన్న కొండంత ఆశతో నేను ఉన్నా. లీకేజీ ఉండదని, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశామని పరీక్షకు ముందు అధికారులు గుప్పించిన హామీలను, వాగ్దానాలను నేను ఎంతో నమ్మాను. అయితే, వాస్తవంలో మాత్రం ఏం జరిగింది? మాకు చివరకు ఏం మిగిలింది? ఇప్పుడు నేను రాస్తున్న ఈ లేఖ.. కేవలం నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగానే కాదు మొత్తం ఈ వ్యవస్థ మీద నేను ఇప్పుడు చేస్తున్న పోరాటానికి ప్రతీక. అప్పుడైనా, నా యీ పోరాటంతో మాకు మల్లే ఇకపై భవిష్యత్తులో ఎవ్వరూ ఇలా నష్టపోరు కదా! ఈ సందర్భంగా ఎన్‌టీఏను ఒక్కటి అడగదలుచుకొన్నా. తోబుట్టువులు, ఫ్రెండ్స్‌తో హ్యాపీగా ఎంజాయ్ చేయొచ్చు' అని మేము ఎంత ఆశపడ్డామో మీకు తెలుసా? అయితే, రెండు రోజు లు గడిచాయో లేదో.. పేపర్ లీకైందని, ఎగ్జామ్‌ను మళ్లీ పెడుతారన్న వార్తలు మమ్మల్ని షాక్‌కు గురి చేశాయి. ఈ ఒక్క ప్రకటనతో వరదల్లో కొట్టుకుపోయిన ఇళ్లు మాదిరిగా మా ఆనందమంతా ఆవిరైపోయింది. ఇక్కడ నేను మరో విషయం గుర్తు చేయదలుచుకొన్నా. పేపర్ లీకైన రోజు 11 ఏండ్ల వయసున్న మా చిన్న చెల్లి నా దగ్గరకు వచ్చింది. టీవీల్లో వార్తలను చూపిస్తూ.. 'ఇండియాలో మన భవిష్యత్తుపై ఎవ్వరికీ ఆసక్తి, శ్రద్ధ లేదు. అనవసరంగా ఎక్కువగా ఆశలు పెట్టుకోకు' అంది. ఆమె మనసులో ఇలాంటి ఆలోచనలు వచ్చేలా చేసింది ఎవరు? ఇప్పుడు ఆమెకు నేను ఏమని సమాధానం చెప్పాలి? 'లేదు.. లేదు.. చెల్లి.. ఈ వ్యవస్థ మనతోనే ఉన్నది' అని అబద్ధం చెప్పాలా? నేనూ ఓ బాధితురాలినేగా.. ఇలాంటి అబద్ధపు మాటలు నేనెలా చెప్పగలను? ఇలాంటి పరిస్థితుల్లో ఇండియాలో మేం చదవబోమంటూ మా చెల్లి తెగేసి చెప్పింది. ఆమె మాటలను బట్టి అభద్రతా భావం అనేది ఎక్కడి నుంచి వస్తుందో నాకు ఇప్పుడు నెమ్మదిగా అర్థమవుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో 'ఈ దేశంలో ఉండటానికి మేమెంతో గర్వపడుతున్నాం' అంటూ నేనెలా చెప్పగలను? దేశాల మధ్య సరిహద్దులు, ఆంక్షలనేవి లేకుంటే నేను కూడా ఇండియా బయట చదివేదాన్ని. ఇది నిజం. మొత్తానికి నాకు అర్థమయ్యింది ఒక్కటే! నిబంధనలు అనేవి కాగితాల మీద పొందుపరచడానికే. కానీ, వాస్తవం మరోలా ఉంటుంది. ఇప్పుడు నేను కూడా ఒకటి నిర్ణయించుకొన్నా. నీట్ ఎగ్జామ్‌కు కష్టపడినవారి కంటే, లీకులతో గట్టెక్కేవారు ఉండే ఇలాంటి చోట నేను ఉండలేను. కఠిన శ్రమకు ఎక్కడ విలువ ఉంటుందో ఆ ప్రపంచానికే వెళ్తా.

## కువైట్‌లో చంద్రగిరి మహిళ ఇక్కట్లు


### మహిళను వెనక్కి రప్పించాని సిఎం ఆదేశం

అమరావతి,మే20 : కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ మహిళకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి ఉపాధి కోసం ఫిబ్రవరిలో కువైట్‌కు వెళ్లగా, అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఓ వీడియో విడుదల చేసింది. గృహ సహాయకురాలిగా పనిచేస్తున్న తనకు సంబంధిత ఏజెంట్లు సరైన ఉద్యోగ వీసా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తాను శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నట్లు వీడియో ద్వారా తెలిపింది. స్వదేశానికి పంపాలంటే డబ్బులు చెల్లించాలని ఏజెంట్లు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది. ఈ ఘటనపై వచ్చిన మీడియా కథనాలకు ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం సూచనలతో వెంటనే స్పందించిన ఏపీ ఎన్ఆర్టీ అధికారులు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు ప్రారంభించారు. భాగ్యవతి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆమెను త్వరితగతిన స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనలో సంబంధిత ఏజెంట్ల పాత్రపై విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే న్యాయపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇక తిరుపతి జిల్లా యంత్రాంగం బాధితురాలి కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉంది. చంద్రగిరి పోలీసులు కూడా కుటుంబానికి భరోసా కల్పిస్తూ, భాగ్యవతి సురక్షితంగా తిరిగి వచ్చే వరకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటన మరోసారి విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. విదేశాలకు వెళ్లే ముందు అధికారిక అనుమతులు, వీసా వివరాలు పూర్తిగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.

## రోడ్డు పక్కన తాటిముంజలు తిన్న చంద్రబాబు దంపతులు

### కార్మికుడితో ముచ్చటించి యోగక్షేమాలు ఆరా

చిత్తూరు,మే 20 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి పాతరోజులను గుర్తు తెచ్చుకున్నారు. బుధవారం సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్ననాటి రోజులు జ్ఞాపకానికి వచ్చాయన్నారు. తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలను అక్కడున్న స్థానికులు ఎంతో ప్రశంసించారు.




# తారక్‌కు అభినందనల వెల్లువ

మే20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. ఇప్పటికే ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ.. ప్రశాంత్‌నీల్ 'డ్రాగన్' గ్లింప్స్‌తో ఫుల్ ట్రీట్ ఇచ్చారు. మరోవైపు ఎన్టీఆర్– త్రివిక్రమ్ కాంబోలో రానున్న 'గాడ్ ఆఫ్ వార్'గా ప్రచారంలో ఉన్న సినిమాకు సంబంధించి నాగవంశీ అప్‌డేట్ ఇచ్చారు. త్వరలోనే షూటింగ్ సెట్‌లో కలుద్దామంటూ ఆయన విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక అభిమానులు, సెలబ్రిటీలు తారక్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఫొటోలు పంచుకుంటున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు. ఒక గొప్ప వారసత్వాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదు. కానీ మీరు దానిని ఎంతో గౌరవంతో, వినయంతో, అసాధారణమైన ప్రతిభతో ముందుకు తీసుకెళ్తున్నారు. మీ వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెప్పడానికి అదే నిదర్శనం. 'డ్రాగన్' గ్లింప్స్ అద్భుతమైన మాస్ విందులా ఉంది. మీరు ఇలాగే కోట్ల మంది హృదయాల్లో ఉంటూ బాక్సాఫీస్‌ను ఒక నిజమైన బాద్‌షాగా ఏలాలని కోరుకుంటున్నాన అంటూ శ్రీను వైట్ల పోస్ట్ చేశారు. హ్యాపీ బర్త్‌డే డియర్ తారక్. హద్దులు దాటి కీర్తిని సొంతం చేసుకున్న ఓ శక్తి ఇప్పుడు మరో గొప్ప ప్రపంచంతో మీ ముందుకు వస్తోంది. డ్రాగన్ గ్లింప్స్ అదిరిపోయింది అంటూ గోపీచంద్ మలినేని శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన వ్యక్తి. నేను అభిమానించే నా హీరో ఎన్టీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. లవ్ యూ కన్నా.. అంటూ నటి ఖుష్బూ విషెష్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే తారక్. నువ్వు ఆనందంగా ఉండాలని ఎన్నో మధురమైన జ్ఞాపకాలను సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నా. డ్రాగన్ గ్లింప్స్ అద్భుతంగా ఉంది అంటూ నారా రోహిత్ ఆనందం పంచుకున్నారు. పవర్‌హౌస్, నా రావణ.. తారక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను. 'డ్రాగన్' గ్లింప్స్ చాలా బాగుంది. మీ డ్యాషింగ్ లుక్ నాకు బాగా నచ్చింది. కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవుతుందని బాబీ శుభాకాంక్షలు తెలిపారు.




# ఓటిటిలోకి సతీ లీలావతి


మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా, 'భీమిలి కబడ్డీ జట్టు'వంటి చిత్రాల ఫేమ్ డైరెక్టర్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో, థియేట్రికల్ రన్ చాలా త్వరగానే ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఎవరూ ఊహించని విధంగా కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఈ సినిమాను ఓటీటీ వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్‌లోకి తీసుకువచ్చింది. మెగా ఫ్యామిలీకి చెందిన ఒక నటి నటించిన సినిమా ఇంత తక్కువ సమయంలో ఓటీటీ బాట పట్టడం టాలీవుడ్‌లో ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రముఖ డిజిటల్ ఎ÷–లాట్‌ఫామ్‌లు 'సన్ నెక్ట్స్'తో పాటు జియో హాట్‌స్టార్‌లు ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా, మే 20 నుంచే తెలుగుతో పాటు తమిళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే కథలో లీలావతి (లావణ్య త్రిపాఠి) ఒక స్టార్ డైరెక్టర్. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల గొడవల వల్ల కొన్ని మానసిక భయాలతో పెరుగుతున్న ఆమెకు సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) అండగా నిలబడి ఆ భయాల నుండి బయటపడేస్తాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటారు. అయితే పెళ్లైన మూడేళ్ల తర్వాత, తాను వేరే అమ్మాయి (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో ఉన్నానని, తనకు విడాకులు కావాలని రామ్ సేతు భార్యను కోరతాడు. దీంతో షాక్‌కు గురైన లీలావతి భర్తను ఇంట్లోనే బంధిస్తుంది. ఆ తర్వాత వారి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి, అసలు సేతు బ్యాక్‌గ్రౌండ్ ఏంటి, చివరికి ఈ జంట ఎలా ఒకటయ్యారు అనేదే ఈ సినిమా ముఖ్య కథాంశం.

# డ్రాగన్ గ్లింప్స్ రిలీజ్

## సోషల్ మీడియాలో షేక్

దర్శకుడు ప్రశాంత్ నీల్, తారక్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు కానుకగా ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. మే 19 అర్ధరాత్రి తారక్ బర్త్‌డేకి కొన్ని నిమిషాల ముందే విడుదలైన ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ప్రశాంత్ నీల్ తన మార్క్ డార్క్ థీమ్‌తో ఏకంగా 4 నిమిషాల 28 సెకండ్ల నిడివితో ఒక భారీ విజువల్ వండర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ గ్లింప్స్ వీడియో 1967 నాటి అంతర్జాతీయ ఓపియం బ్యాక్‌డ్రాప్‌లో, గోల్డెన్ ట్రయాంగిల్ నేపథ్యంలో సాగే ఒక క్రూరమైన, హింసాత్మకమైన చీకటి ప్రపంచాన్ని కళ్లకు కట్టింది. ఇందులో హీరోయిన్ రుక్మిణి వసంత్ వాయిస్ ఓవర్‌తో కథా నేపథ్యాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేస్తూ చివరగా అసలైన 'డెవిల్'ను ఎంట్రీ చేయించారు. అఫ్ఘాన్ ట్రేడింగ్ కంపెనీకి 'చీఫ్ అసస్సిన్' (ప్రధాన హంతకుడు) అయిన 'లూగర్'అనే అత్యంత భయంకరమైన పాత్రలో ఎన్టీఆర్ లుక్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఈ గ్లింప్స్‌లో ఎన్టీఆర్ రఫ్ అండ్ లీన్ లుక్, గంభీరమైన కళ్లు అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఒక సీన్ లో శవాల దిబ్బపై నిలబడి ఎన్టీఆర్ చెప్పే డైలాగ్ థియేటర్లలో విసిల్ వర్తీగా నిలవడం ఖాయం. 'దేవుడు నాకో గొప్ప వరం ఇచ్చాడు.. ట్రిగ్గర్ నొక్కగానే మర్చిపోవడం' అంటూ తారక్ బేస్ వాయిస్‌తో చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ప్రశాంత్ నీల్ సృష్టించిన ఈ సరికొత్త ప్రపంచంలో ఎన్టీఆర్ క్యారెక్టరైజేషన్ మునుపెన్నడూ చూడని విధంగా, ఒక ఊరమాస్ బీస్ట్ మోడ్లో ఉంది. ఈ భారీ యాక్షన్ డ్రామాలో బాలీవుడ్ ఎవర్ గ్రీన్ స్టార్ అనిల్ కపూర్ ఇండియన్ నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్'గా ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తుండగా, బిజు మీనన్, ఖుష్బూ సుందర్, అశుతోష్ రాణా, గురు సోమసుందరం, రాజీవ్ కనకాల వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రవి బస్రూర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరియు భువన్ గౌడ విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం 5 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 11, 2027న థియేటర్లలోకి రానుంది.







# దురంధర్-2పై హైకోర్టులో వ్యాజ్యం

బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించిన 'ధురంధర్ 2' కు ఇప్పుడు ఓ చిక్కు ఎదురైంది. ఈ సినిమాలో సాయుధ దళాల కార్యకలాపాల వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. సశస్త్ర సీమా బల్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీపక్ కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఆ సినిమా కల్పిత కథ కావచ్చుని, కానీ భద్రతాదళ సిబ్బంది లేవనెత్తిన ఆందోళనలనూ విస్మరించలేమని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ని ఆదేశించింది. ఈ సినిమా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై, రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో ఇప్పటికే 'నెట్‌ప్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. భారత్‌లో జూన్ 5 నుంచి ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. జూన్ 4న రాత్రి 7గంటలకు డిజిటల్ ప్రీమియర్ ఉండనుంది.




# బాలకృష్ణ మూవీలో మంచు మనోజ్

'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటుడు మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్న దర్శకుడు, మనోజ్ పోషించబోయే పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, థియేటర్లలో ఆ మ్యాజిక్‌ను ప్రేక్షకులు ఎప్పుడు చూస్తారా అని తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఈ సినిమాలో మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. గతంలో 'ఊ..కొడతారా ఉలిక్కిపడతారా' చిత్రంలో కలిసి నటించిన బాలకృష్ణ, మంచు మనోజ్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ భారీ బడ్జెట్ మూవీలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. ఇందులో బాలయ్య సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జైసింహా' వంటి ఘనవిజయాల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న నాలుగో చిత్రం ఇది కావడంతో ఈ జంట మరోసారి బాక్సాఫీస్ వద్ద మేజిక్ రిపీట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. వృద్ధి సినిమాస్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com